ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
శనివారం 11 జనవరి 2025





వేదికపై సీఎం చంద్రబాబు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, మాధవి, నసీర్, కార్పొరేషన్ చైర్మన్లు ఉండవల్లి శ్రీదేవి, పిల్లి మాణిక్యరావు, దేగల ప్రభాకర్ తదితరులు



మంగళాద్రిలో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీ నృసింహస్వామి



మంగళగిరిలో శంఖుతీర్థం స్వీకరిస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి

- నేత్రపర్వంగా... నృసింహుని ఉత్తర ద్వార దర్శనం

మంగళగిరి సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. ముక్కోటి దేవతలు ఒక్కచోట చేరిన వేళ, వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా ఆ విష్ణుమూర్తి దర్శనమిచ్చి భక్తకోటిని తరింపజేశారు. మంగళాద్రి శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి ఉత్తరద్వార దర్శనం శుక్రవారం అత్యంత రమణీయంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేతుడైన శ్రీ లక్ష్మీనృసింహుడు భక్తుల జయజయ ధ్వానాల నడుమ సరిగ్గా నాలుగు గంటల ప్రాంతంలో ఉత్తర ద్వారంలోకి ప్రవేశించారు. అక్కడి నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ స్వామివారి దివ్యతేజోరూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఓ పక్క నృసింహుని ఉత్తర ద్వార దర్శనం నేత్రపర్వంగా సాగుతుండగా... శతాబ్దాల సంప్రదాయాన్ని అనుసరించి ఓంకారనాద జనితమైన బంగారు దక్షిణావృత శంకుచే భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. శంఖు తీర్థం స్వీకరించేందుకు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, శైవక్షేత్రం పీఠాధిపతి శ్రీ శివస్వామి, పలువురు న్యాయాధికారులు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకుని, శంకుతీర్థం స్వీకరించారు. దేవాదాయ శాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డీసీ లీలాకుమార్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైకుంఠపురానికి పోటెత్తిన భక్తులు

తెనాలిలోని వైకుంఠపురం శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారంలో స్వామి అమ్మవార్లను అలంకరించి వేకువ జాము 4.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయానికి వచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు.



తెనాలి వైకుంఠపురంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న మంత్రి మనోహర్



గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



నరెడ్కో షోలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

బిల్డ్ ఏపీతో ముందుకు

- నిర్మాణరంగాన్ని నిలబెట్టేందుకు చర్యలు
- రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబునాయుడు
- గుంటూరులో రియల్ సందడి.. 12వ ప్రాపర్టీ షో ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, పక్కన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేలు నసీర్, రామాంజనేయులు, బిల్డర్స్

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): 'బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. బ్రాండ్ ఏపీ ఇమేజ్‌తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి. వ్యవసాయం లాభసాటి కావాలి. పర్యాటకం ఊపందుకోవాలి. సంపద పెరగాలి. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చాను..' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం గుంటూరు స్తంభాలగురువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నేషనల్ రియల్ ఎస్టేట్ కౌన్సిల్(నరెడ్కో), క్యాపిటల్ జోన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12వ ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు మంత్రి నారాయణతో కలిసి ప్రారంభించారు. తొలుత స్టాల్స్‌ను పరిశీలించి నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎటు చూసినా విధ్వంసం.. రాష్ట్రమంతా అంధకారమే. ఏడు నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. నిర్మాణరంగమైతే ఐదేళ్ల అడ్రస్ లేకుండా పోయింది. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురిచేయడంతో ఈ రంగం పూర్తిగా దెబ్బతింది. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం..' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.



ప్రసంగిస్తున్న మంత్రి నారాయణ

గతాన్ని మర్చిపోయి.. పరుగెత్తాలి

నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఇప్పటికే వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశామన్నారు. ఇప్పటిదాకా నిదానించిన నిర్మాణరంగాన్ని నిలబెడుతున్నామన్నారు. గతాన్ని మర్చిపోవాలని, నడవాలి.. పరుగెత్తాలని సూచించారు. నిర్మాణ రంగంలోనూ వచ్చిన నూతన ఆవిష్కరణలను ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ.1,500 సంపాదించవచ్చన్నారు. గత ఐదేళ్లు ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదని కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుందన్నారు.

రూ.50 వేల కోట్లతో అమరావతి పనులు

అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని సీఎం చెప్పారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదన్నారు. కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామన్నారు. అది పూర్తయితే గుంటూరు-అమరావతి కలిసిపోతుందన్నారు. ఐటీని అందిపుచ్చుకుని విదేశాలకు వెళ్లిన వారిలో గుంటూరువాసులు ఎక్కువన్నారు. ఇతర దేశాల్లో మాదిరి రాష్ట్రంలోనూ స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టిస్తామని తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ బ్రహ్మాండంగా పని చేస్తోందన్నారు.



సభకు హాజరైన బిల్డర్స్

అనుమతులు ఇక సరళతరం : మంత్రి నారాయణ

నేషనల్ బిల్డింగ్ కోడ్ సలహాలు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మోడల్ బిల్డింగ్ బైలాస్‌కు అనుగుణంగా నిర్మాణ రంగంలో అనుమతుల నిబంధనలు సరళతరం చేస్తూ శుక్రవారం పురపాలక శాఖ జీవో జారీ చేసిందని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందాలన్నారు. ఈ క్రమంలో ఈ రంగంలోని వారికి ఇబ్బంది లేకుండా చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సూచించారన్నారు.

రాక్షస పాలనలో ఐదేళ్లు : గద్దె తిరుపతిరావు

గత ఐదేళ్లు రాష్ట్రంలో రాక్షస పాలనలో ఉన్నామని ప్రాపర్టీ షో కమిటీ చైర్మన్ గద్దె తిరుపతిరావు తెలిపారు. నిర్మాణ, స్థిరాస్తి రంగాల్లో ఉన్న వారు అప్పులు పాలయ్యారని, చాలామంది రాష్ట్రం విడిచి వెళ్లిపోయారన్నారు. అమరావతి ఉద్యమం ధర్మబద్ధమైనదని అందరూ విశ్వసించినందునే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల విషయంలో 700 మందికి పైగా బిల్డర్లు నష్టపోయారని, వారికి న్యాయం చేయాలన్నారు.

నాణ్యమైన కార్మికులు దొరకడం లేదు: హరిబాబు

రాష్ట్రంలో నాణ్యమైన కార్మికులు లభించక ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని నరెడ్కో చైర్మన్ హరిబాబు తెలిపారు. వారు వాళ్ల రాష్ట్రాల్లో ఖర్చంతా పెడుతున్నారని, అదే స్కిల్ డెవలప్‌మెంట్ ఇక్కడి కార్మికులకు ఇస్తే వారి ఆదాయం మూడు రెట్లు పెరగడంతో పాటు జీడీపీలో వృద్ధి సాధిస్తామన్నారు. ప్రభుత్వం భూమిని ఇస్తే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. జూలైలో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో ఒక సమ్మిట్ నిర్వహిస్తామన్నారు.

ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం..

నరెడ్కో ప్రోపర్టీ షో ప్రారంభోత్సవానికి గుంటూరు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, నసీర్‌అహ్మద్, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయరు సజీలా, నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్, ప్రతినిధులు చుక్కపల్లి రమేష్, ఎస్ఎల్‌వీ రాజు, హీరానందని, మామిడి సీతారామయ్య, నాగవంశీ, శ్రీనాథ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి రద్దీ



రద్దీగా ఉన్న గుంటూరు ఆర్టీసీ బస్టాండ్

8 ఆన్‌లైన్‌లో పందెం కోళ్లు

గోకులం గగ్గోలు

- బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం
- షెడ్ల నిర్మాణంపై అధికారుల హడావుడి
- చెల్లింపులు జరగక లబ్ధిదారులకు ఆర్థిక వెతలు
- ప్రారంభోత్సవాలు సరే.. నగదు ఇవ్వాలంటున్న పాడి రైతులు
- పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రూ.6 కోట్ల బిల్లుల పెండింగ్
- వైసీపీ ప్రభుత్వం మంజూరు చేయని రూ.50 కోట్ల బిల్లుల కోసం ఎదురుచూపులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) పాడి పోషకులను ప్రోత్సహించేందుకు గత టీడీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా పథకాలను ప్రవేశపెట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని కొనసాగిస్తూ నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పెద్దఎత్తున మినీ గోకులం నిర్మాణాలను ఉపాధి హామీ నిధులతో అనుసంధానం చేస్తూ మంజూరు చేసింది. దీంతో మూడు జిల్లాల్లో పాడి రైతులు 1846 మినీ గోకులం షెడ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చారు. పాడి రైతుల చేత హడావుడిగా షెడ్ల పనులను ప్రారంభించారు. నిధుల కొరత లేదని, త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఉపాధి సిబ్బంది పాడి రైతులు వెంటపడ్డారు. దీంతో లబ్ధిదారులు అప్పులు చేసి మరీ షెడ్లను నిర్మించుకున్నారు. తీరా బిల్లుల చెల్లింపులు చేయాల్సి వచ్చే సరికి తొలుత వెంట పడిన అధికారులు ఇప్పుడు చేతులెత్తేశారు. బిల్లులు మంజూరు కాక లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లులు చెల్లింపుల విషయంలో అదిగో ఇదిగో అంటూ ఉపాధి సిబ్బంది కాలయాపన చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పల్నాడు జిల్లాలో 708, బాపట్ల జిల్లాలో 765, గుంటూరు జిల్లాలో 373 షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. పల్నాడు జిల్లాలో సుమారు 250 పూర్తయినట్లు డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు. బాపట్ల జిల్లాలో 185, గుంటూరు జిల్లాలో 170 వరకు పూర్తి చేసినట్లు సమాచారం.

నాటి పరిస్థితులు పునరావృతం..

నిర్మాణాలు పూర్తి అయిన గోకులం షెడ్లను ప్రారంభించేందుకు డ్వామా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యేల చేత వీటిని ప్రారంభిస్తున్నారు. ప్రారంభోత్సవాలు సరే తమ బిల్లుల మాటేమిటని లబ్ధిదారులు అధికారులను నిలదీస్తున్నా వారి నుంచి సరైన సమాధానం ఉండ టం లేదు. 2018 - 2019 నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయా అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో దాదాపు రూ.6 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు అంచనా. అధిక శాతం రైతులు 4

(మిగతా 8వ పేజీలో)



ఈపూరు మండలంలో పిల్లర్ల స్థాయిలో నిలిచిపోయిన గోకులం షెడ్ నిర్మాణం



ఈపూరు మండలంలో గోకులం పథకం కింద నాడు నిర్మించిన షెడ్

కోట్లు కొల్లగొట్టినా.. చర్యలేవీ..?

- జీడీసీసీబీ సీఈవోపై రాష్ట్ర సహకార శాఖ తీవ్రఆరోపణలు
- ఉద్దేశపూర్వకంగానే మోసాలను దాచారని వెల్లడి
- కొత్త సీఈవో నియామకానికి రంగం సిద్ధం



గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రూ.60వేల పెన్షన్ సొమ్ముతో పంచాయతీ కార్యదర్శి పారిపోతే అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, తక్షణమే సస్పెండ్ చేశారు. మరి గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జీడీసీసీబీ)లో కొన్ని వందల కోట్లు దారి మళ్లించిన వారిని ఏమి చేశారో తెలుసా?! కేసు పెట్టలేదు.. సస్పెండ్ చేయలేదు.. చిన్న క్రమశిక్షణ చర్య కూడా తీసుకోలేదు. పైగా ఆ ఉద్యోగి చిన్న ఉద్యోగంలో ఉంటే ప్రమోషన్ ఇచ్చి మరింత పెద్ద పోస్టులో కూర్చోబెట్టారు. అదనంగా జీతభత్యాలు పెంచేశారు. ఇదంతా ఎలా సాధ్యం అయ్యింది అంటే జీడీసీసీబీలో ఉన్న సీఈవో ఎవరు ఏమి చేసినా చూస్తూ కూర్చోవడంతో అక్రమార్కులు దినదిన ప్రవర్థమానంగా విలసిల్లారు. బ్యాంకు లో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంలో సీఈఓ పూర్తిగా విఫలం అయినట్లు సాక్షాత్తూ రాష్ట్ర సహకార శాఖ ప్రకటించింది. మోసాలను దాచటంలో

(మిగతా 8వ పేజీలో)

నరేంద్ర లేఖతో కదిలిన డొంక..

గత ఐదేళ్ల కాలంలో డీసీసీబీలో ఇబ్బడిముబ్బడిగా జరిగిన అక్రమాల డొంక పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర లేఖతో కదిలింది. ఇక్క డ జరిగిన అక్రమాలపై ఆయన శాసనసభలో మా ట్లాడటంతో పాటు, ప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖ రా శారు. దానిపై సీరియస్‌గా స్పందించిన ప్రభుత్వం విచా రణకు ఆదేశించింది. నరేంద్ర లేఖ ఆధారంగానే ఉమ్మ డి జిల్లాలోని ముగ్గురు కలెక్టర్‌లకు వారి పరిధిలోని డీసీసీ బ్యాంకులలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని లేఖలు రాయటం జరిగింది. అక్కడ కలెక్టర్‌లు చర్యలు చేపట్టే లోపే ప్రభుత్వం సెక్షన్ 51 కింద సమగ్ర విచారణకు ఆదేశించింది.

కొండలా పెరిగిన మొండి బకాయిలు..

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని 42 డీసీసీబీ శాఖల్లో కొండలా పెరిగిపోయిన మొండి బాకీలు బ్యాంకు ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చాయి. ఆడిట్ నివేదిక ప్రకారం గుంటూరు జిల్లాలో రూ.225కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.151కోట్ల మొండి బకాయిలు ఉన్నాయి. బాపట్ల జిల్లాలో ఎంత ఉన్నాయనేది లెక్క తేలటం లేదు. అసలు ఈ బకాయిలు ఎవరివి అన్న విషయాన్ని ఇన్నాళ్లు చాలా గోప్యంగా ఉంచుతూ వచ్చారు. సమగ్ర విచారణ తర్వాత వాటి సంగతి తేలే అవకాశం ఉంది.

సీసీఐ కేంద్రాల్లో క్వింటాకు రూ. 30 వసూలు

● రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో క్వింటా పత్తికి మార్కెటింగ్ సిబ్బంది రూ.30 వసూలు చేస్తున్నారని తెలుగు స్టేట్స్ కామన్ మ్యాన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీతను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్‌శాఖకు చెందిన కింది స్థాయి సిబ్బంది రైతుల వద్ద నుంచి ఈ సొమ్మును వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడిగినంత ఇవ్వని పక్షంలో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. సుమారు రూ. 90 లక్షల వరకు వసూలు చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఇందులో అన్ని స్థాయిల అధికారుల పాత్ర ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు, విచారణ సంస్థలకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఇవికాక మధ్యవర్తులుగా ఉన్న వ్యక్తులు రైతుల వద్ద నుంచి క్వింటాకు రూ. 100 నుంచి రూ.200 వరకు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఈ-క్రాప్ బుకింగ్, ఇతర డాక్యుమెంట్‌ల పేరుతో ఈ వ్యవహారం జరుగుతుందని గౌరు వెంకటేశ్వరరావు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అద్దె మొండి బకాయిలపై జడ్పీ అధికారుల దృష్టి



వినుకొండ పంచాయతీరాజ్ అతిథి గృహాంను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో కృష్ణ

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో పేరుకు పోయిన అద్దె మొండి బకాయిల వసూలుపై జిల్లా పరిషత్ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ శుక్రవారం పల్నాడు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. తొలుత వినుకొండ వెళ్లిన ఆయన అక్కడ ఉన్న జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్, అతిథి గృహంను పరిశీలించారు. అక్కడ రూ.2 లక్షల 93 వేల అద్దె బకాయిలను వెంటనే వసూలు చేయించారు. అనంతరం నరసరావుపేటలో ఉన్న జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఎన్నో నెలలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలపై సమీక్ష నిర్వహించారు. రావాల్సిన మొత్తం బకాయిలో రూ. 4.43 లక్షలు అప్పటికప్పుడు వసూలు చేయించారు. మిగిలిన మొత్తం త్వరలో జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 38.37 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

మధ్యవర్తిత్వంతో కక్షిదారులకు ప్రయోజనం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

● న్యాయమూర్తులకు ముగిసిన శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయనీ, కోర్టు ఫీజు కూడా వాపస్ వస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరుగుతున్న మధ్యవర్తిత్వంపై శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఏపీ హైకోర్టు ఎంపిక చేసిన న్యాయమూర్తులకు మధ్యవర్తిత్వంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ముగింపు కార్యక్రమానికి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి టి.లీలావతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పీడీజే వైవీఎస్‌బీజీ పార్థసారథి మాట్లాడుతూ 40 గంటల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. మధ్యవర్తిత్వం అనేది పూర్తిగా కక్షిదారుల స్వచ్ఛంద ప్రక్రియ అన్నారు. సమస్య పరిష్కారంలో కక్షిదారులే కీలక పాత్రదారులనీ, మధ్యవర్తిత్వంలో కక్షిదారుల ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఉంటుందన్నారు. తమకు అనుకూలమైన రీతిలో కక్షిదారులు కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కోర్టు ఫీజు వాపస్ ఇస్తారని తెలిపారు. కక్షిదారులు సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. రాజస్థాన్, కేరళ నుంచి శిక్షణ కోసం నియమించిన ఆచార్య అడ్వకేట్ ప్రమీలా, అడ్వకేట్ వి.పి. తంకచన్‌లను న్యాయమూర్తులు సత్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు పాల్గొన్నారు.

8వ ఆర్థిక గణనకు కేంద్రం ఆదేశాలు

● జిల్లా స్థాయి కమిటీల నియామకం

● విధివిధానాల ఖరారు

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాల వారీగా 8వ ఆర్థిక గణనకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఎకనామిక్ సెన్సస్ త్వరలో జరగనుంది. ఆర్థిక గణన సజావుగా జరిగేందుకు వీలుగా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీలను ప్రభుత్వం నియమించింది. కమిటీకి చైర్‌పర్సన్‌గా జిల్లా కలెక్టర్, సభ్యులుగా మున్సిపల్ కమిషనర్లు, పరిశ్రమలు, ఐ అండ్ పీఆర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఎస్ఎస్‌వో నుంచి ఒకరు, ఐటీ నిపుణుడు, జిల్లా ఎస్పీ ఉంటారు. మెంబర్ కన్వీనర్‌గా జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారి వ్యవహరిస్తారు.

దేశ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొనేందుకు..

దేశ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొనేందుకు ఈ ఆర్థిక గణనని కేంద్ర ప్రభుత్వం చేపడుతుంది. ఎకనామిక్స్ సెన్సస్ సందర్భంగా ఉత్పాదకరంగంలో ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర పరిశ్రమలన్నింటిని లెక్కిస్తారు. తద్వారా పరిశ్రమలు ఎన్ని, వాటిల్లో ఎంతమంది ఉద్యోగ, ఉపాధి పొందుతున్నారు. పెట్టుబడులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, యాజమాన్యం ఎలాంటిది వంటి వివరాలన్ని సేకరిస్తారు. జీడీపీ(గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) విషయంలో సూక్ష్మ, వికేంద్రీకరణ ప్రణాళిక కోసం ఈ సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుంది.

సాధ్యమైనంత త్వరగా..

తొలి ఎకనామిక్ సెన్సస్‌ని దేశంలో ప్రప్రథమంగా 1977లో నిర్వహించారు. ఆ తర్వాత 1980, 1990, 1998, 2005, 2013లో నిర్వహించి వాటి గణాంకాలను విడుదల చేశారు. చివరిసారిగా ఏడో ఆర్థిక గణన 2019లో ప్రారంభించారు. అయితే కోవిడ్ కారణంగా దాని ఫలితాలను కేంద్రం నేటికీ విడుదల చేయలేకపోయింది. అయితే ఇప్పుడు వాటి గణంకాల వలన ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో 8వ ఆర్థిక గణనని ఈ సంవత్సరంలోనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి గురువారం మూడు (గుంటూరు, పల్నాడు, బాపట్ల) జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు వెలువడ్డాయి. సాధ్యమైనంత త్వరగా కమిటీని నియమించి ఆర్థిక గణనని వేగవంతంగా చేపట్టి ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదికలు అందజేయాలని ఆదేశించింది.

పీఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య), జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతలో నైపుణ్యాల్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నడుంబిగించింది. ఇందుకోసమే పీఎం ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్యాధికారి కొండా సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ, యువకులు https://pminternship.mca.gov.in/loginఅనే లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పది పాసైన అభ్యర్థులతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీలు పూర్తి చేసిన 21 నుంచి 24 సంవత్సరాలలోపు వారు అర్హులని తెలిపారు. ప్రోగ్రామ్‌కు ఎంపికైన వారికి రూ.6500 వన్ టైమ్ గ్రాంట్, భారత ప్రభుత్వం నుంచి నెలకు రూ. 4500, పరిశ్రమల ద్వారా రూ. 500 సంవత్సరం పాటు అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తారు. ఇంటర్న్‌షిప్‌లో చేరే వారికి వ్యక్తిగత బీమా సౌకర్యం ఉంది. ఇప్పటికే ఉన్న పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10 నుంచి 21 మధ్యలో పైన పేర్కొన్న లింకులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 998853335, 8712655686 నంబర్‌లో సంప్రదించాలని నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు తెలిపారు.

వాటర్ గ్రిడ్ పథకానికి టెండర్

● రూ.1200 కోట్ల వ్యయంతో పనులు

● పథకం అమలుకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కృషి

నరసరావుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పల్నాడులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వాటర్ గ్రిడ్ పథకంను ప్రభుత్వం చేపట్టింది. రూ.1200 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు పథకం నిర్మాణాకి సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్ నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పనులు చేపట్టకుండా పథకాన్ని అటకెక్కించారు. వాటర్ గ్రిడ్ పథకం అమలు కోసం ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు విశేషంగా కృషి చేశారు. టెండర్ ప్రక్రియ ప్రారంభం కావడంతో వాటర్ గ్రిడ్ అమలులో ముందడుగు పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులో నాగార్జున సాగర్ నుంచి నీటిని గ్రిడ్ పథకానికి వినియోగిస్తారు. ఈ నీటిని శుద్ధి చేసి పైప్ లైన్‌ల నిర్మాణంతో ఓవర్ ట్యాంక్‌ల ద్వారా గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న జలజీవన్ మిషన్, అమృత్ పథకాలకు వాటర్ గ్రిడ్‌ను అనుసంధానం చేస్తారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ జలాన్ని అందించే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపడుతున్నారు. బోర్లు.. బావుల ద్వారా నీటిని వినియోగిస్తుండటంతో ఫ్లోరైడ్ వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. నది జలాలను అందించడం ద్వారా ఫ్లోరైడ్‌ను పూర్తిగా నిరోధించే అవకాశం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో వాటర్ గ్రిడ్ నిర్మాణం కోసం ఎంపీ జరిపిన చర్యలు సఫలమయ్యాయి. సహరించిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల ఆందోళన ఉధృతం



జిల్లా కోర్టు వద్ద పోలీసుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న న్యాయవాదులు

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పొన్నూరులో న్యాయవాది బేతాళం ప్రకాశరావుపై ఎస్సై చేయి చేసుకున్న వ్యవహారం పోలీస్ వర్సెస్ అడ్వకేట్‌గా మారింది. ఇందుకు బాధ్యులైన పొన్నూరు సీఐ రవికిరణ్, ఎస్ఐ రాజ్‌కుమార్, ముగ్గురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలంటూ న్యాయవాదులు ఆందోళన కొనసాగిస్తున్నారు. వారం రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నారు. నాలుగు రోజులుగా జిల్లా కోర్టు మెయిన్ గేటు వద్ద నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. నిరసనలో భాగంగా శుక్రవారం గుంటూరు జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద న్యాయవాదులు పొన్నూరు సీఐ, ఎస్ఐల దిష్టిబొమ్మలు దహనం చేశారు. సీఐ, ఎస్ఐలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పొన్నూరు ఎస్ఐని వీఆర్‌కు పంపామని, ఆయనపై కేసు కూడా నమోదు చేశామని పోలీసు అధికారులు అంటున్నారు. సీఐ, కానిస్టేబుళ్లపై కూడా చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు ఆందోళన ఉధృతం చేస్తున్నారు. శుక్రవారం జిల్లా కోర్టు మెయిన్ గేటుకు తాళం వేసి ఎవరూ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. రిమాండ్ ఖైదీలను కోర్టులో హాజరు పర్చేందుకు ఎస్కార్ట్‌గా వచ్చిన పోలీసులు సైతం లోపలికి వెళ్లకుండా న్యాయవాదులు గేట్లకు తాళాలు వేశారు. న్యాయవాదుల నిరసన నేపథ్యంలో విధులకు హాజరు కాలేకపోయామని ఉన్నతాధికారులకు చెప్పుకునేందుకు పోలీస్ సిబ్బంది న్యాయవాదుల నిరసనను తమ సెల్‌ఫోన్లో వీడియో తీశారు. ఈ క్రమంలో న్యాయవాదులు, పోలీసుల మధ్య వాదోపవాదాలు జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ సమయంలో జిల్లా జడ్జి పార్థసారథి అక్కడకు రావడంతో వివాదం సద్దుమణిగింది. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గౌరవిశంకర్, మాజీ అధ్యక్షుడు శాంత కుమార్, సభ్యులు ఝాన్సీ, క్రాంతి కుమార్, బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, ఆనంద్, సోపాటి బాబు, మధిర నాగేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన కొనసాగిస్తాం

బేతాళం ప్రకాశరావును కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళనను ఉధృతం చేస్తామని జిల్లా ఫెడరేషన్ చైర్మన్, జీబీఏ ప్రెసిడెంట్ కాసు వెంకటరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కోర్టు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపైనే పోలీసులు దాడులు చేస్తుంటే ఇక సామాన్య మానవుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. న్యాయవాదిపై దాడి చేసిన పొన్నూరు ఎస్ఐ, సీఐలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను కలిసి కోరినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆయన ధ్వజమెత్తారు. శనివారం నుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు కోర్టులు బహిష్కరించే విధంగా పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కొంత మంది గిరిజన సంఘాల వారు జిల్లా ఎస్పీని కలిసి ఎస్ఐకు మద్దతు తెలుపుతూ న్యాయవాది బేతాళం ప్రకాశరావుపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది.

గుంటూరు కళాపరిషత్ నాటక సంబరాలు ప్రారంభం



నాటక ప్రదర్శనలను ప్రారంభిస్తున్న ఆలోకం పెద్దబ్బయ్య, నాయుడు గోపి

గుంటూరు(తూర్పు), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో, గుంటూరు కళా పరిషత్ నాటక సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిలుగా గుంటూరు కళా పరిషత్ అధ్యక్షుడు వీవీ మల్లికార్జునరావు, కార్యదర్శి బి.పూర్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ యెండ్లూరి సీతారామాంజనేయులు, ప్రముఖ రంగస్థల నటుడు వేముల మోహనరావు, కళాకారుడు, రచయిత షేక్ సైదా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. అనంతరం సిటీ వాకర్స్ అసోసియేషన్, బీఎమ్ రెడ్డి దర్శకత్వం వహించిన గుంటూరు వారి చే 'స్వేచ్ఛ', శ్రీ సాయి ఆర్ట్స్, గోపరాజు విజయ్ దర్శకత్వం వహించిన కొలకలూరి వారిచే 'జనరల్ బోగీలు', కళానికేతన్ వీరన్నపాలెం వారిచే వై బుచ్చయ్య చౌదరి దర్శకత్వం వహించిన 'ఋతువులేని కాలం' నాటికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ గౌరవ సలహాదారు ఆలోకం పెద్దబ్బయ్య, ఉపాధ్యక్షుడు నాయుడు గోపి మాట్లాడుతూ ప్రదర్శనల్లో భాగంగా శనివారం గంగోత్రి, పెదకాకాని వారిచే అష్టమ వసువు(సాంఘిక పద్య నాటకం)ను ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు.

రేపు ఉపకార వేతనాలు పంపిణీ

● 300 మంది విద్యార్థులకు రూ. 50 లక్షలు పంపిణీ



ఆహ్వాన పత్రాలు విడుదల చేస్తున్న డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య

గుంటూరు (విద్య) జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఈ నెల 12న కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవ పున్నయ్య తెలిపారు. శుక్రవారం జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ స్కూల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బసవపున్నయ్య మాట్లాడుతూ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు అమెరికాలో స్థిరపడిన డాక్టర్ జాస్తి వెంకటేశ్వర్లు, డాక్టర్ కొల్లి రాధాకృష్ణమూర్తి, కొడాలి రాజా వీరయ్య, బొప్పన ద్వారకా ప్రసాద్, కెనడాల స్థిరపడిన డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, పుట్టగుంట వేణుగోపాలరావు, గుంటూరుకు చెందిన డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, డాక్టర్ కృష్ణ ప్రసాద్ , డాక్టర్ యడ్లపల్లి లక్ష్మణస్వామి, పారిశ్రామికవేత్తలు కర్నాటి వెంకటేశ్వర్లు నాట్కో ఫార్మా ఆధ్వర్యంలో సొసైటీని ఏర్పాటు చేశామని వివరించారు. ఏటా క్రమం తప్పకుండా ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు వివరించారు. సొసైటీ కోశాధికారి డాక్టర్ పుట్టగుంట వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిభ, పేదరికం ప్రాతిపదికన విద్యార్థులకు కులాలకు అతీతంగా ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బొప్పన ద్వారక ప్రసాద్, డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, వడ్లమూడి గోవర్ధనరావు, కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్ డీన్ నామినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 12న కేఎల్‌పీ స్కూల్‌లో జరిగే ఉపకార వేతనాల పంపిణీకి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నాట్కోఫార్మా ఉపాధ్యక్షుడు నన్నపనేని సదాశివరావు తదితరులు హాజరుకానున్నారని నిర్వాహకులు వెల్లడించారు.

ఈపూరు సొసైటీలో రూ.2.20 లక్షలు చోరీ



ఎరువుల గోడౌన్‌లో పరిశీలిస్తున్న ఎస్ఐ ఉమామహేశ్వరరావు

ఈపూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఈపూరులోని సొసైటీ భవనంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఎరువులు, పురుగు మందులు విక్రయించిన నగదు రూ 2.20 లక్షలు చోరీకి గురైయ్యాయి. గోడౌన్‌కు ఏర్పాటు చేసిన షట్టర్ పైకి లేపి భవనంలోకి ప్రవేశించిన దుండగులు నగదు తీసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌ను తీసుకు వెళ్లారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. సీఈవో పోకా కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హిమాలయ అగ్రిటెక్‌పై విజిలెన్స్‌కు ఫిర్యాదు

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ బయో మందులతో రైతులను నట్టేట ముంచుతున్న హిమాలయ అగ్రిటెక్‌పై జీవీ రావు అనే వ్యక్తి గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. హిమాలయ అగ్రిటెక్ పేరుతో వినుకొండకు చెందిన బాలునాయక్ అనే వ్యక్తి జీ-2 అనుమతి లేకుండానే బయో ఉత్పత్తులు విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని గ్రామాల్లో ఈ వ్యక్తి విక్రయాలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. నకిలీ బయో మందులు అమ్మినందుకు ఈ వ్యక్తిపై వినుకొండలో ఇప్పటికే కేసు నమోదు అయిందని తెలిపారు. అక్కడ నుంచి వచ్చి ఇక్కడ భారీస్థాయిలో అమ్మకాలు జరుపుతున్నట్టు విజిలెన్స్ ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

నేడు రూ.5.95 లక్షల ఉపకార వేతనాల పంపిణీ



ఎండీ తులసీ యోగీష్ చంద్ర

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): 'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్, గుంటూరు' వారి ఆధ్వర్యంలో ఉన్నత విద్య అభ్యసిస్తూ చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 115 మంది గుంటూరు జిల్లా పోలీసు సిబ్బంది వారి పిల్లలకు శనివారం రూ. 5.95 లక్షల ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు తులసీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసీ యోగీష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని పోలీస్ కల్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్ హాజరై వితరణ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై ఆర్డీవో విచారణ

శావల్యాపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శావల్యాపురం రెవెన్యూ కార్యాలయంలో ప్రతి పనికి అర్జీదారుల నుంచి అధికారులు నగదు వసూలు చేస్తున్నారని ఇటీవల వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట ఆర్డీవో మధులత స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధితులను విచారించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకొంటే తహసీల్దార్ తన వద్ద రూ.1000 తీసుకొని సర్టిఫికెట్ ఇచ్చారని మండలంలోని మతుకుమల్లి గ్రామానికి చెందిన ముండ్రు పేరమ్మ ఆర్డీవోతో చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. నివేదికను కలెక్టర్‌కు పంపించి తదుపరి చర్యలు తీసుకొంటామని ఆర్డీవో తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శుక్రవారం నాటికి 565.50 అడుగులు ఉంది. ఇది 245.34 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9567 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7937 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 30,033 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 50,237 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 43,595 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	119,127,137
చికెన్ విత్ స్కిన్	226.00
చికెన్ స్కిన్ లెస్	236.00

58,485 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 51,445 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 58,485 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 47,402 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7500	14500	334	7200	15000
నెంబరు. 5	8000	14000	నెంబరు.5	8500	8500
273	9000	12000	273	8000	10200
341	7500	15200	341	10000	10000
4884	9500	9500	4884	--	--
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	16000	తేజ	7500	15100
బ్యాడిగి	7500	13500	బ్యాడిగి	8500	13200
దేవనూరు డీలక్స్	8000	14000	దేవనూరు డీలక్స్	10000	10000
తెల్లకాయలు	4000	10500	తెల్లకాయలు	4000	9000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రెండో శనివారం సందర్భంగా విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, మరికొన్ని ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

● చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యేల్చూరి

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు వ్యాపారులకు చట్టాలపై అవగాహన కల్పించేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు యేల్చూరి వెంకటేశ్వర్లు కోరారు. ఇటీవల చాంబర్ ఎన్నికల్లో గెలుపొందిన యేల్చూరిని పలువురు న్యాయవాదులు శుక్రవారం ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాపార సంస్థలలో ప్రాథమిక సూత్రాలు తెలియక అధికారులు, కష్టమర్ల చేతిలో ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని రకాల వ్యాపారాలు వ్యాపారులల్లో మెలుకువలు తెలియక అప్పులిచ్చి డబ్బు రాక నానా అవస్థలు పడుతున్నారన్నారు. వ్యాపార సంస్థల వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త వెచ్చ కృష్ణమూర్తి, యువ న్యాయవాదులు నారదాసు వీర మణీంద్ర, నూనె పవన్ తేజ, గోగుల నాగిరెడ్డి, షేక్ నయినా, గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలివ్వాలి

గుంటూరు(తూర్పు), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాలలో రెండు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం కోసం రూ 5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీ పీ ఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయాల్లో పేదల నుంచి సేకరించిన అర్జీలను అధికారులకు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పశ్చిమ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాలు ఇస్తానని చెప్పి, ఏడు నెలలు గడిచినా ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇప్పటికే సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించామని, హామీ అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలోని అధికారులకు అర్జీలు అందజేశారు. నిరసనల్లో సీపీఐ నాయకులు మేడా హనుమంతరావు, జీ సురేష్ బాబు, ఆకేటి అరుణ్ కుమార్, రావుల అంజి బాబు, చల్లా మరియాదాసు, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ బృందాల తనిఖీలు

● 191 మందికి రూ. 10.56 లక్షల అపరాధ రుసుం

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌విజిలెన్స్, ఆపరేషన్ విభాగాల సంయుక్త నేతృత్వంలో డి 10 సెక్షన్ పరిధిలో ఐపీడీ కాలనీ, సాయిబాబా కాలనీ, పొన్నూరు రోడ్డు, బుడంపాడు ప్రాంతాల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఇన్‌చార్జి ఎస్ఈ కేవీఎల్ఎన్ మూర్తి, ఈఈ (డీపీఈ) సీహెచ్ వెంకటేశ్వర రావు, గుంటూరు టౌన్1 ఆపరేషన్ ఈఈ టీ శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో 51 మంది అధికారులు, 155 మంది సిబ్బంది, 51 బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ విషయాన్ని డీపీఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3705 సర్వీసులు తనిఖీ చేసి అనుమతి లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడటం, ఇతర కేటగిరిల్లో, అదనపు లోడ్‌తో వినియోగించడంపై 191 మందికి 10.56 లక్షల అపరాధ రుసుం విధించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ చౌర్యం నేరమని, చౌర్యానికి పాల్పడే వారిపై 9440812263, 9440812360కు ఫిర్యాదులు చేయాలని కోరారు. ఈ దాడుల్లో డిప్యూటీ ఈఈలు కే రవికుమార్, ఎన్ఎమ్ ప్రసాద్, ముస్తాక్ అహ్మద్, ఏఈలు కోటేశ్వరరావు, చంద్రశేఖర్, ఆపరేషన్ఏఈలు సతీష్‌కుమార్, శివశంకర్, బీ దేవదాస్ తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

గుంటూరు(తూర్పు), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడులోని లొయోలా పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలను పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతిరెడ్డి అంతోని మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులో ఉన్న మేధోశక్తి, సృజనాత్మకతను వెలికితీస్తాయని అన్నారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి జీ వి ఎస్ రాహుల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమాలను పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పీ నరేష్ పర్యవేక్షించారు.

వాహనంపై నుంచి పడి వ్యక్తి మృతి

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): 'స్థానిక అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగరాలాబీడు 4వ లైను కి చెందిన పంతగాని సంగీతరావు(35) టాటా ఏస్ వాహనంపై నుంచి పడి మృతి చెందాడు. బొంగరాలాబీడులోని రాణి సౌండ్స్, లైటింగ్‌లో పని చేస్తుంటాడు. ఈ నెల 9న సాయంత్రం 6:30 గంటల సమయంలో గోడౌన్ లో టాటాఏస్ వాహనం నుంచి సౌండ్ బాక్సులు దించుతూ ప్రమాదవశాత్తు పై నుంచి కింద పడ్డాడు. ఈ ఘటనలో సంగీతరావు తలకు బలమైన గాయాలు కావడంతో జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. మృతుడు సంగీతరావు అన్న పంతగాని కొండలరావ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన నారెడ్కో 12వ ప్రాపర్టీ షోలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతం పలికారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు నసీర్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, తాడికొండ మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణలు చంద్రబాబు హెలీ ప్యాడ్ వద్దకు వెళ్లి స్వాగతం పలికారు. ప్రాపర్టీ షోలో నారెడ్కో అమరావతి విభాగం చైర్మన్ గల్లా రామచంద్రరావు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు మాధవి, నసీర్

ఉత్తర ద్వార దర్శనం....సకల పాప హరణం

● ముక్కోటి వేడుకలకు భక్తులతో పోటెత్తిన వైష్ణవాలయాలు

గుంటూరు(తూర్పు), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని వైష్ణవ ఆలయాలు పండుగ శోభ సంతరించుకున్నాయి. స్థానిక అరండల్‌పేట, బ్రాడీపేట, ఆర్ అగ్రహారం, బృందావన్‌గార్డెన్స్, శ్రీ రామనామక్షేత్రం, విద్యానగర్, వికాస్‌నగర్, గోరంట్ల, అన్నపూర్ణనగర్, మల్లారెడ్డినగర్ తదితర ప్రాంతాల్లోని వైష్ణవ ఆలయాలన్ని ప్రత్యేకంగా అలంకరించారు. మూలవిరాట్‌కు విశేషాభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి. వేకువజాము నుంచే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. దీంతో ఆలయాలు కిటకిట లాడాయి. అర్చకులు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దివ్య రూపాన్ని భక్తులు దర్శించుకుని, అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామి వారిని పలువురు ప్రజా ప్రతి నిధులు, అధికారులు దర్శించుకున్నారు. కార్యక్రమాలను పాలకవర్గ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



ఆర్ అగహారంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



అరండల్‌పేటలోని రంగనాయక స్వామి ఆలయం వద్ద..



బృందావన్‌గార్డెన్స్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..

హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మ పరిరక్షణకు, దేవాలయాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఏకాదశి సందర్భంగా శనివారం ఆయన తూర్పు నియోజక వర్గంలోని పలు ఆలయాలను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలు సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు.

దళిత ఉద్యోగుల బాధ్యత మరువద్దు: ఎమ్మెల్యే ఆనందబాబు

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): దళిత విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేలా ఉద్యోగస్తులు ప్రణాళికలు రూపొందించాలని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. స్థానిక బొంగరాల బీడులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్ర వారం మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎం ప్లాయీస్ (మేడ్) 2025 క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారా ఉద్యో గాలు పొందిన వారు పే బ్యాక్ టూ సొసైటీ అనే నినాదంతో దళిత ఉద్యోగులు బాధ్య తగా వ్యవహరించాలని కోరారు. అనంతరం మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ మాట్లాడారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు, దేవపాల్ తదితరులు

అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన జీఎంసీ కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గుంటూరులో పర్య టించారు. సీఎం ఏయే మార్గాల్లో అయితే పర్య టిస్తారో ఆయా మార్గాల్లో శుక్రవారం తెల్లవారు జామున కమిషనర్ పర్యటించారు. శ్రీ కన్వె న్షన్, ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఆర్‌టీఓ ఆఫీస్ రోడ్డు, జేకేసీ కాలేజి రోడ్డు, గుజ్జనగుండ్ల జం క్షన్, హనుమయ్య కంపెనీ వరకు ఆయన పర్య టించారు. పారిశుధ్య పనులను పరిశీలిం చారు. అనంతరం నగరంలోని చుట్టుగుంట సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలిం చారు. క్యాంటీన్‌లో టిఫిన్ చేస్తున్న వారిని ఆహార నాణ్యతపై అడిగి తెలుసు కున్నారు. డిప్యూటీ కమిషనర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ నగరాల జాబితాలో గుంటూరు చేరాలి

● ఎమ్మెల్యే గల్లా మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు

● రూ. 6.60 కోట్లతో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ నగరాల జాబితాలో గుంటూరు చేర డమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. గుంటూరు ఏటుకూరు రోడ్డు కం పోస్ట్ యార్డ్‌లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు శుక్రవారం వారిద్దరూ కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడా చెత్త పేరుకు పోకుండా ఉండేందుకు దీనిని ఏర్పాటు చేశామని, ఇంటి నుంచి నేరుగా సేకరించిన తడి చెత్త, పొడిచెత్తను ఇక్కడే వేరు చేసి జిందాల్, మీథేన్ గ్యాస్ ప్లాంట్‌కు 120 మెట్రిక్ టన్నుల చెత్తను తరలిస్తామని చెప్పారు. హైదరాబాద్, వైజాగ్, తిరుపతి తదితర మహా నగరాల్లో ఈ ప్రక్రియ జరుగుతుందని, స్వచ్ఛ నగరాల జాబితాలో గుంటూరు చేరా లంటే ఈ ప్రక్రియ ద్వారానే సాధ్యమని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి ఈ తరహా స్టేషన్‌లు రాబోతున్నాయని, తొలిస్టేషన్‌కు నేడు శంకుస్థాపన చేశామని చెప్పారు. ఆయా స్టేషన్లను 6 కోట్ల 60 లక్షలతో 15వ స్థాయి సంఘ నిధులతో నిర్మించ బోతున్నామని, నాలుగు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.



గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్

'బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు'

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆమె గుంటూరులోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున శనివారం గుంటూరు ఏ కన్వేషన్ హాలులో వేడుకలు నిర్వహి ంచబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో వడ్డెర నాయకులు ఈశ్వర్, వెంకట్, చంద్రగిరిబాబు, జాన్ సైదా, మణి కుమారి, అయ్యప్ప, శీను తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చిత్రం

'ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి'

గుంటూరు(తూర్పు), జనవరి 10(ఆంధ్ర జ్యోతి): సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ రేఖ పిలుపు నిచ్చారు. జిల్లాలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట జరుగుతున్న అంగన్వాడీలు చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. రేఖ మాట్లాడుతూ ఏడాది క్రితం అర్హులైన హెల్పర్లకు ప్రమోషన్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి ఇంతవరకు ఉద్యో గాలు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రక్రియను ఈ జిల్లాలో మాత్రం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. సెల్ ఫోన్లు పనిచేయక పోయినా, అధికారులు మెమోలు ఇచ్చి వేధించడం సబబు కాదన్నారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వై నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తక్షణమే యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.



ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మికి సమస్యలు తెలుపుతున్న నాయకులు

● ఐసీడీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

దీక్షలు అనంతరం సమస్యలు పరిష్కారించాలని కోరుతూ అంగన్వాడీలు కలెక్టరేట్ నుంచి ఐసీడీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. అనంతరం ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మికి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖాళీల భర్తీ, ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని పీడీ హామీ ఇచ్చారు.

మానవత్వం మరిచి విషాద ఘటనపై రాజకీయమా?

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిడాక్టర్ సురేష్ కుమార్

గుంటూరు సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో జరిగిన విషాద ఘటనపై మానవత్వం మరిచి విపక్ష నేత వైఎస్ జగన్, వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శవం కనిపిస్తే చాలు రాబందులా వాలిపోవడం ఒకటే అతడికి తెలిసిన రాజకీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తమాతో బాధపడుతున్న ఒక మహిళ ప్రాణం కాపాడాలని గేట్లు తెరిచిన సమయంలో దురదృష్టవశాత్తు చోటుచేసుకున్న తొక్కిసలాటను చిలువలు పలువుగా చేసి, రాజకీయ స్వార్థం కోసం రాద్ధాంతం చేయడం జగన్‌కు తగదని హితవు పలికారు. జరిగిన దుర్ఘటన అందరిని కలచి వేసిందని, అటు టీటీడీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు పరిహారం కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

'ఆయుర్వేదంతో పరిపూర్ణ ఆరోగ్యం'పై రేపు అవగాహన సభ

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): 'ఆయుర్వేదంతో పరిపూర్ణ ఆరోగ్యం' అనే అంశంపై స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఆరోగ్యసభ నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివ రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద వైద్య చికిత్సపై ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పీ శివకల్యాణ్ ప్రధాన వక్తగా హాజరై అవగాహన కల్పిస్తారన్నారు. ఆయుర్వేద వైద్య విధానం అవసరం, ఏయే దీర్ఘకాలిక వ్యాధులు నయం చేసుకోవచ్చు వంటి అంశాలను వివరిస్తారని తెలిపారు.

ఎన్జీవో కాలనీ పార్కుకు బెంచీల వితరణ

గుంటూరు విద్య, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్జీవోకాలనీలోని పార్కులో వాకర్స్ కోసం చెరుకూరి రామ తులశమ్మ ఆరు బెంచీలు అందజేశారని పార్కు కమిటీ అధ్యక్షులు జక్కిరెడ్డి సుబ్బాయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. రామ తులశమ్మ భర్త చెరుకూరి సూరి బాబు జ్ఞాపకార్థం పార్కులో వాకర్స్ కోసం రూ. 50 వేలు విలువైన ఆరు బెంచీలు అందించడం హర్షణీయమని సంఘం సభ్యులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో రామ తులశమ్మ కుమారుడు నవీన్‌కుమార్, కమిటీ సభ్యులు జక్కిరెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.



బెంచీల పంపిణీలో పాల్గొన్న కమిటీ సభ్యులు

సీతారామయ్య హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురం మెయిన్ రోడ్ లోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్(సీబీఎస్ఈ)పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ప్రాంగణం అంతటా గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా, ఐదు రకాల విశిష్ట దేవాలయాల నమూనాలతో తీర్చి దిద్దారు. ముగ్గుల పోటీలు, భోగీమంటలు, బొమ్మల కొలువు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, పురాతన వస్తువుల ప్రదర్శన, చేతివృత్తుల ప్రదర్శన, సంప్రదాయ పిండి వంటల ప్రదర్శన, చిరు ధాన్యాల ప్రదర్శన, చిన్నారుల సంగీత, నృత్య ప్రదర్శనలతో అచ్చ తెలుగుదనం ఉట్టిపడేలా కనుల విందు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు పోసి వారిని ఆశీర్వదించారు. పాఠశాల గౌరవాధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ , పాఠశాల సెక్రెటరీ , కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణు వర్ధన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, ట్రెజరర్ చేకూరి రామకోటేశ్వర రావు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



భోగి మంటలు వేస్తున్న రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెంకటేశ్వరరావు

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యం: ఆర్ఎస్‌యూ

గుంటూరు(తూర్పు), జనవరి 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ (ఆర్ ఎస్ యూ) జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం ఆర్ఎస్‌యూ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ వచ్చిన తరువాత విద్య విలువైన వస్తువుగా మారిందన్నారు. పేదలకు విద్య అందని ద్రాక్షాల మారిందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలో విద్యార్థులు చనిపోతున్న ఘటనలపై అధికారులు స్పందించడలేదని అన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో 211 మంది ఎంపిక

గుంటూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న కానిస్టేబుళ్ళ దేహదారుఢ్య పరీక్షల్లో శుక్రవారం 211 మంది అభ్యర్థులు తదుపరి పరీక్షలకు ఎంపికయ్యారు. ఎస్పీ ఆధ్వర్యంలో జరుగు తున్న ఈ పరీక్షలకు 346 మంది హాజరు కాగా, వారిలో 78 మంది సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో వెనుదిరిగారు. మిగి లిన 268 మంది అభ్యర్థులకు శరీర కొలత పరీక్షలు నిర్వహించగా వారిలో 18 మంది ఛాతి, ఎత్తు తదితర కొలతలు సరిపోకపోవడంతో తిరస్కరింపబడ్డారు. మిగిలిన 250 మందికి 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 29 మంది విఫలమయ్యారు. 221 మంది తదుపరి పరీక్షలకు అర్హత సాధించారు. ఒకరు పరుగు పందెంలో పాల్గొనలేదు. దీంతో 220 మందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా వారిలో 130 మంది అర్హత సాధించగా 90 మంది విఫలమయ్యారు. 220 మందికి లాంగ్ జంప్ నిర్వహించగా వారిలో 208 మంది అర్హత సాధించగా 12 మంది విఫలమయ్యారు. మొత్తం 268 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో 211 మంది అర్హత సాధించగా, 57 మంది విఫలమయ్యారు. కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షల నిర్వహణ తీరును ప్రతి సందర్భంలోనూ స్వయంగా పరిశీలించి, పరీక్షల నిర్వహణ అధికారులకు, అభ్యర్థులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. అదనపు ఎస్పీలు సుప్రజ, హనుమంతు పాల్గొన్నారు.



పరుగు పందెం పోటీలో అభ్యర్థులు

'విజ్ఞాన్'లో ఘనంగా సిస్కో థింగ్‌క్యూబేటర్ ఇన్నోవేషన్ మేళా

గుంటూరు(విద్య),జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సిస్కో థింగ్ క్యూబేటర్ ఇన్నోవేషన్ మేళా -2025ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజ్ఞాన్ వర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, ఈ సెల్, నాస్కామ్ సం యుక్త ఆధ్వర్యంలో సిస్కో ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాస్కామ్ ఫౌండేషన్ ఇన్నోవేషన్ మేనేజర్ సహన్ రాజ్ మాట్లాడుతూ ఈ మేళా ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణల సామర్థ్యాన్ని పెంపొం దించేందుకు, వ్యాపారాత్మక ఉత్సాహాన్ని కలిగిం చేందుకు ఒక డైనమిక్ వేదికగా నిలు స్తుందన్నారు. యువతలో నూతన ఆవిష్కర ణలను పెంపొంపొందించే మైండ్‌సెట్‌ను పెంచేందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సహన్‌రాజ్ తదితరులు


వ్యర్థాలపై యుద్ధం..విద్యార్థుల స్ఫూర్తికి నిదర్శనం

● హెచ్‌సీసీ కార్యదర్శి కుటుంబరావు


గుంటూరు(విద్య),జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వ్యర్థాలపై యుద్ధం ప్రకటిస్తూ విద్యార్థులు నిర్వహించే స్ఫూర్తివంతమైన కార్యక్రమాలు హర్షణీయమని హిందూ కళాశాల కౌన్సిల్ కార్యదర్శి(హెచ్‌సీసీ) కుటుంబరావు అన్నారు. కలెక్టర్ బంగ్లారోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలి? వాటి వినియోగాన్ని ఎలా తగ్గించాలో నాటక రూపంలో విద్యార్థులు ప్రదర్శన ఆకట్టుకుందని అన్నారు. ప్రతి ఒక్కరూ 'నో ప్లాస్టిక్' అనే నినాదంతో ముందుకుసాగాలని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి పీ రామచంద్రరాజు, ప్రిన్సిపాల్ హేమాంబ, కోశాధికారి రామ్‌సుభాష్, న్యాయవాది కృష్ణ శ్రీనివాస్, హెచ్ఎం కృష్ణఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు.



పోటీల్లో గెలిచిన విద్యార్థులతో కుటుంబరావు, రామచంద్రరాజు తదితరులు



ఓ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో అమ్మకం కోసం ఉంచిన వివిధ రకాల పందెం కోళ్ల



ఆన్‌లైన్‌లో పందెం కోళ్లు





సంక్రాంతి పండుగ వచ్చిందంటే సంప్రదాయ పిండివంటలతోపాటు అందరినీ ఉర్రూతలూగించేవి కోడి పందాలే. గతంలో పల్లెటూర్లకే పరిమితమైన పందాలు ఇప్పుడు సంప్రదాయం పేరుతో పట్టణాల చెంతకూ చేరిపోయాయి. కోడి పందాల కోసమని ప్రత్యేకంగా పెంచుతున్న పందెం కోళ్లు రూ. లక్షలు పలుకుతున్నాయి. ఇప్పటి వరకు ఇదంతా చుట్టపక్కల గ్రామాల్లో తెలిసిన కోళ్ల పెంపకందారుల దగ్గర బేరాలు జరిగిపోతే, మరికొందరు ఇంకో అడుగు ముందుకు వేసి పందెం కోళ్లను ఆన్‌లైన్‌లోపెట్టిమరీ అమ్మేస్తున్నారు. జాతి, సైజును బట్టి రేట్లు పలుకుతుంటే, కొందరు యూట్యూబర్స్ తమ యూట్యూబ్ ఛానల్స్ ద్వారా కోళ్లను చూపించి, రేటు, ఫోన్ నంబర్ పెట్టి అమ్మకాలకు మార్గం చూపుతున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ పందెం కోళ్ల అమ్మకాలు జోరందుకుంటున్నాయి.



ఆన్‌లైన్‌లో, యూట్యూబ్ ఛానల్స్‌లో పందెం కోడి రేట్లు, అడ్రస్, ఫోన్ నంబర్‌లుపెట్టి అమ్మకాలకు సిద్ధం చేసిన పుంజులు




తెనాలి, జనవరి 10, (ఆంధ్రజ్యోతి): గుంటూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య జిల్లా, పాత గోదావరి జిల్లాల్లో వీటి జోరు మూడు బుకింగ్‌లు, ఆరు ఆన్‌లైన్ బేరాల కింద సాగిపోతోంది. ఇదిట్లా ఉంటే, కోడి పందెం వేసేందుకు పుంజు కాలికి కట్టే కత్తులు నుంచి, పదునైన గోరు తరహాలో ఉండే సాధనాలూ ఆన్‌లైన్‌లో అమ్మేస్తున్నారు. జంతు క్రూరత్వ నిరోధచట్టం 1960 వచ్చాక కోడి పందాలపై నిషేదం వచ్చింది. 2015లో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం దీనిపై నిషేధం కొనసాగింపును సమర్థించింది. అయితే 2018లో మాత్రం కత్తులు, బ్లేడ్‌ల వంటి వాటిని ఉపయోగించకుండా, పందాలు కాయకుండా సంప్రదాయ పద్ధతిలో పందాలు పండుగ పర్వదినాల్లో వేసుకునేందుకు మాత్రం షరతులతో కూడిన అనుమతినిచ్చింది. అయితే దీనిని ఆసరా చేసుకుని పందెం రాయుళ్ల ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా రూ. వేల కోట్ల పందాలకు బరులు సిద్ధం చేస్తూనే వచ్చారు.

ఆన్‌లైన్ సైట్‌లలో పుంజుల అమ్మకాలు..

2019లో పందె వేస్తుండగా చూస్తున్న వ్యక్తికి కోడి కాలికి కట్టిన కత్తి తగిలి చనిపోయిన నేపథ్యంలో పందాలపై నిషేధం విధించాలని బలంగా వినిపించినా, అప్పట్లో వైసీపీ ప్రభుత్వ పెద్దలు రూ. కోట్ల విలువైన పందేలకే విలువివ్వటంతో ఎటువంటి ఆటంకం కలగలేదు. ఇప్పుడు కూడా పందెం కోడి కాలు దువ్వుతూనే ఉంది. దీంతో పందెం కోళ్లకు మంచి గిరాకీనే

- వాటి గుణగణాలు, జాతి వివరాలు పెట్టి అమ్మకాలు
- వీటిపై యూట్యూబర్‌ల ప్రత్యేక వీడియో ప్రచారం
- కొన్ని సైట్‌లలోనూ అమ్మకానికి పుంజులు
- పుంజుతో పాటు, కత్తులు, ఆహారం అన్నీ ఆన్‌లైన్‌లోనే..
- తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాల జోరు



పందెం పుంజులకు ప్రత్యేక ఆహారం

ఆన్‌లైన్‌లోనూ పందేలు సంసిద్ధం..

ఇదిట్లా ఉంటే... ఇప్పటి వరకు క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ వంటి క్రీడలపై ఆన్‌లైన్ పందాలకు సిద్ధపడ్డట్టే, కోడి పందాలకూ సిద్ధపడుతున్నారు. కొన్ని ప్రత్యేక సైట్‌లు లైవ్‌లో పందాలు చూపించి వాటిపై పందాలు కాసుకునేలా ఆన్‌లైన్ జూదానికి ఏర్పాట్లు చేయటం కొసమెరుపు. మరోపక్క కోడి పందాల తరహాలో ఆన్‌లైన్‌లో మనమే పందాలు వేసేలా, ఒక కోడిని ఎంపిక చేసుకుని పందానికి దిగే తరహాలో కొన్ని నిషేధిత ఆన్‌లైన్ సైట్లు వీటిని ఏర్పాటు చేయటం గమనార్హం. ఇవికాక కోళ్ల పెంపకం పుస్తకాలు ఎప్పటి నుంచో ఆన్‌లైన్‌లో దొరికేస్తుంటే, కొత్తగా పందెం కోళ్ల పెంపకానికి సంబంధించిన జాగ్రత్తలతోనూ పుస్తకాలు ఆన్‌లైన్‌లోకి వచ్చేశాయి. కుక్కుట శాస్త్రం పేరుతో తెలుగులోనే పుస్తకాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. మొత్తం మీద ఆన్‌లైన్‌లో కోడి పందానికి సంబంధించి ఏది కనిపించినా వదలకుండా ఆసక్తిగా వీక్షకులు ఆదరించటం పండుగ సంప్రదాయ వేడుకలపై, పందాలపై ఉన్న ఆసక్తికి నిదర్శనమే.



బోనులో ఉంచిన కోడిపైకి మరో పుంజును వదిలి పందెం వేస్తున్న చిత్రం



పందెం వేసే కోళ్ల కాలికి కట్టే కత్తులు, పదునైన గోళ్లవంటి సాధనాలు అమ్మకానికి ఆన్‌లైన్‌లో దర్శనం

వచ్చింది. బయటి మార్కెట్‌లో ఒక్కో పందెం కోడి రకాన్ని బట్టి రూ. 20వేల నుంచి రూ. లక్ష వరకు పలుకుతుంటే, ఆన్‌లైన్‌లో మాత్రం రూ. 4వేల నుంచి రూ. 25వేల వరకు పందెంకోళ్ల ధరలు పెట్టటం విశేషం. కాకి, కాకి నెమలి, కాకి డేగ, కోడి నెమలి, సవల, నెమలి కక్కెర, అబ్రాస్, ఎర్రడేగ, నలుపు గౌడు, డేగ, పింగళి, వంటి రకాలను చూపించి రేట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. వాటితోపాటే వారి కోళ్ల ఫారం అడ్రస్, ఫోన్ నంబర్‌లు ఇచ్చేసి, వాటి ఆధారంగా అమ్మకాలు జరిపేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ బేరాలూ పెరిగిపోయాయి.

యూట్యూబ్‌లో పుంజుల సమాచారం..

కోడిని ఇస్తూనే ఏ రోజు ఏ రకం పుంజు పందె గెలుస్తుంది? ఏ రోజు ఏ దిశలో పుంజును పందానికి వదలాలి? గ్రహాలు, రాశులు ఆధారంగా ఏ రకం కోడి పందెం గెలుస్తుందనే సూచనలూ ఆన్‌లైన్‌లో పెట్టేస్తున్నారు. ఇవన్నీ కాకుండా వారఫలాలూ కోళ్లకు వర్తిస్తాయంటూ మరికొన్ని జాగ్రత్తలూ వివరిస్తున్నారని కొనుగోలుదారులు చెబుతున్నారు. సంక్రాంతి పండుగ మూడు రోజులలో భోగి రోజున గౌడ నెమలి, నెమలి రకానికి చెందిన పుంజులు గెలుస్తాయని, 14వ తేదీ మకర సంక్రాంతి రోజున యాసర, కాకిడేగ, కాకి నెమలి వంటి పుంజులు, 15వ తేదీ కనుమ రోజున డేగ, ఎర్రకాకి వంటి రకాలు గెలుస్తాయంటూ నక్షత్ర బలాన్ని బట్టి సూచనలివ్వటం విశేషం. అయితే ఇవన్నీ యూట్యూబ్‌లో దర్శనమిస్తుంటే, పక్షం రోజుల నుంచి వీటిని వీక్షించేవారి సంఖ్యా పెరిగిపోతోంది. పందెం కోడిని పందెంలో అలుపు రాకుండా ఎట్లా ఈత కొట్టించాలి, వాటికి పందానికి సిద్ధంచేసే ముందు ఏ ఆహారం పెట్టాలి? వంటి సూచనలూ ఉచితంగా అందించేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ వ్యాపారానికి మంచి డిమాండ్ పెరిగింది.



కోట్లు కొల్లగొట్టినా..
చర్యలేవీ ?

(5వ పేజీ తరువాయి)

సీఈఓ ఉద్దేశ పూర్వక జాప్యం ప్రదర్శించినట్లు వెల్లడించింది. చట్టబద్ధమైన విధుల నిర్వహణలో బ్యాంకులోని అన్ని స్థాయిల్లోని అధికారులు విఫలం అయినట్లు నిర్ధారించింది. అక్రమాల ఉప్పు అందినప్పుడే బ్యాంకు ప్రధాన కార్యక్రమంలోని అధికారులు మేల్కొనుంటే ఇంత పెద్ద మోసం జరిగేది కాదని సహకార అధికారులు చెబుతున్నారు.

సీఈఓ మార్పు షురూ !

డీసీసీ వ్యవహారం లో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈఓ కృష్ణవేణి ని మార్చేందుకు రంగం సిద్ధం అయ్యింది. ఆమె స్థానంలో కొత్త సీఈఓ ను నియమిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. నూతన సీఈఓ ను నియమించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన బ్యాంకు అక్రమాల్లో అన్ని స్థాయిల అధికారుల పాత్ర ఉందని ప్రాథమిక విచారణ లో తేలినట్లు సహకార శాఖ ఉన్నతాధికారి వెల్లడించారు. అందరిపై క్రిమినల్ చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

120 రోజుల్లో పూర్తి కానున్న విచారణ

రాష్ట్ర సహకార శాఖ జీడీసీసీ అక్రమాలపై సెక్షన్ 51కింద విచారణకు ఆదేశించింది. చట్టబద్ధత కలిగిన ఈ విచారణ ప్రక్రియ 120 రోజుల్లో ముగియాలి. జిల్లాలోని 42 జీడీసీసీ శాఖల్లో జరిగిన అన్ని రకాల లావాదేవీలపై ఈ విచారణ జరుగుతుంది. స్వల్ప, మధ్య తరహా,దీర్ఘకాలిక రు ణాల మం జూరు, రికవరీ తది తర అంశాల పై లోతుగా వి చారణ జరుపుతారు. రుణాల మం జూరులో ఏ విధమైన నియమ నిబంధనలు పాటించా రు అన్న దానిపై పరిశీలన చేస్తారు. అవిగాక కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉద్యోగ నియామకాలు, బదిలీలు, నకిలీ సర్టిఫికెట్లు తదితర అంశాల పై కూడా విచారణ జరుపుతారు. సెక్షన్ 51 విచారణ పూర్తి అయిన తరువాత తీవ్రమైన చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

గోకులం గగ్గోలు

(5వ పేజీ తరువాయి)

నుంచి ఆరు పశువుల యూనిట్ల షెడ్ల నిర్మాణం చేపట్టారు. చెప్పిన విధంగా విడతల వారీగా బిల్లులను చెల్లించకపోతుండటంతో షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు చాలావరకు నిలిపివేశారు. షెడ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు బిల్లుల కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.

చెల్లింపులపై స్పష్టత లేదు..

గోకులం షెడ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పిల్లర్, రూఫ్, ఫ్లోరింగ్, ఫినిషింగ్ దశల్లో నాలుగు విడతలుగా బిల్లులు చెల్లించాలి. లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాకు ఉపాధి పథకం కింద బిల్లులు జమ చేయాలి. పశువుల షెడ్లకు లబ్ధిదారుడు 10 శాతం చెల్లిస్తే 90 శాతం ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. కోళ్ల, గొర్రెలు, మేకలు పెంపకందారులు వాటా ధనం మొత్తం వ్యయంలో 30 శాతం చెల్లిస్తే 70 శాతం ప్రభుత్వం చెల్లించాలి. అయితే నెల రోజులకుపైగా ఉపాధి హామీ పథకం స్లాట్ నుంచి బిల్లులు విడుదల కావడంలేదు. దీంతో లబ్ధిదారులు ఉపాధి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే బిల్లుల చెల్లింపులపై అధికారుల నుంచి సరైన సమాధానం లేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

2018 నుంచి బిల్లుల పెండింగ్

టీడీపీ హయాంలో 2018లో మినీ గోకులం పథకం కింద రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్ల బిల్లులు నేటికీ చెల్లించలేదు. నాలుగు పశువులు ఉంటే రూ.1.5 లక్షలు, ఆరు పశువులకు రూ.1.8 లక్షలను షెడ్ల నిర్మాణాలకు గత టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. దీంతో అప్పట్లో పాడి పోషకులు పెద్దఎత్తున షెడ్లను నిర్మించుకున్నారు. అయితే ఎన్నికలు జరిగి 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో గోకులం షెడ్ల బిల్లులను పక్కనపెట్టేసింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలో దాదాపు రూ.50 కోట్లకు పైగా బిల్లుల బకాయిలు ఉన్నట్లు పశు సంవర్ధకశాఖ లెక్కలు తెలియజేస్తున్నాయి. బిల్లులు చెల్లించాలని రైతులు పలుమార్లు ఆందోళన చేసినా వైసీపీ ప్రభుత్వం స్పందించలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేస్తుందని రైతులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు.

మిర్చియార్డులో ఢిల్లీ బృందం పర్యటన



మిర్చియార్డులో పర్యటిస్తున్న ఢిల్లీ బృంధం

గుంటూరుసిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి అనే నినాదంలో భాగంగా ప్రధాన మంత్రి కార్యాలయంలోని ఓడీఓపీ విభాగంలో పనిచేస్తున్న అధికారుల బృందం శుక్రవారం గుంటూరు మిర్చి యార్డుని సందర్శించారు. డాక్టర్ ఇషదీప్, డాక్టర్ దివ్య బృందం ముందుగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిర్చి ఫోటో ఎగ్జిబిషన్‌ను పరి శీలించారు. కలెక్టర్ నాగలక్ష్మీతో భేటీ అనంతరం లాం ఉద్యాన వర్సిటీని, అంకిరెడ్డిపాలెంలోని విశ్వసాయి ఫుడ్స్, కోల్డ్‌స్టోరేజ్, గుంటూరు మిర్చియార్డును సందర్శిం చారు. మిర్చియార్డులో ఈ-నామ్ నిర్వాహణతీరుపై యార్డుకార్యదర్శి వినుకొండ అంజనే యులు, యార్డు ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం కేంద్ర బృందానికి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్, డాక్టర్ సీవీ రమణ, డాక్టర్ సి. శారద పాల్గొన్నారు.



మంత్రి అనగానికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు

ఘనంగా మంత్రి అనగాని జన్మదినోత్సవం

- శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ప్రముఖులు

రేపల్లె, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తీరప్రాంత అభివృద్ధికోసం కృషి చేస్తానని రెవెన్యూశాఖామంత్రిఅనగాని సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని మంత్రి అనగానికి గజమాలలు వేసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి కేక్‌కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణా,పశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తాతా ఏడుకొండలు, కేసనరామకృష్ణ, పూషడపు కుమారస్వామి, కొపనాతి రాజశేఖర్, ఓగిబోయిన వెంకట్‌యాదవ్, కొలసాని రాము, నర్రా సుబ్బయ్య, మేకా శివరామకృష్ణ, విచారపు వీరయ్య, చింతల సుబ్బారావు, మల్లాది రామకృష్ణ, గోగినేని పట్టాభి రామారావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, మద్రాసు సాంబశివరావు, పంతాని సాయికుమార్, దేవగిరి రవి, కేసన వాసు, యరగళ్ళ శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి రద్దీ



గంటల తరబడి పడిగాపులు.. బస్సుల్లో సీట్లు కోసం ఎగబడు తున్న ప్రయాణీకులు.. ఇదీ శుక్రవారం ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో ప్రయాణీకులు పడిన ప్రయాణ కష్టాలు. సంక్రాంతి పండుగ రద్దీ ఆర్టీసీకి శుక్రవారం నుంచే ప్రారంభమైంది. విద్యా సంస్థలకు ఈనెల 10వ తేదీ నుంచే ప్రకటించటంతో పెద్ద ఎత్తున ప్రయాణీకులు సంక్రాంతి పండుగకు సొంతూళ్ళకు పయనమయ్యారు. అటు గుంటూరు రైల్వే స్టేషన్‌లోనూ ప్రయాణికుల రద్దీ స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా సుదూరం వెళ్లాల్సిన ప్రయాణికులు రిజర్వేషన్ ఖరారు కాకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

బస్సుల్లో సీట్ల కోసం ఎగబడుతున్న ప్రయాణీకులు

గుంటూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ కోసం ఆర్టీసీ అధికారులు సాధారణ సర్వీసులతో పాటు అదనపు సర్వీసులను ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్ళిన ప్రయాణీకులు గుంటూరు చేరుకునేందుకు హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పాటు విశాఖ వంటి దూర ప్రాంతాల నుంచి గుంటూరుకు వచ్చేలా బస్సులను ఏర్పాటు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా జిల్లా పరిధిలోని ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణీకులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. రద్దీకి అనుగుణంగా బస్సులను సమకూర్చటంలో విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు - తెనాలి, గుంటూరు- విజయవాడ, గుంటూరు - బాపట్ల, చీరాల, గుంటూరు-నరసరావుపేట, సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ళ వంటి ప్రాంతాలకు రద్దీ కనిపించింది. ప్రధానంగా పల్నాడు ప్రాంతం వైపునకు ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవటంతో బస్టాండ్‌లోనే పడిగాపులు కాయాల్సి వచ్చింది.

సీట్ల కోసం ఎగబడిన ప్రయాణీకులు

పల్నాడు ప్రాంతంలోని నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, మాచర్ల, వినుకొండ వంటి ప్రాంతాలకు ప్రయాణీకుల రద్దీ కనిపించింది. బస్సులు బస్టాండ్‌లోకి రాగానే సీట్ల కోసం ప్రయాణీకులు ఎగబడ్డారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రయాణీకుల రద్దీ ఉన్న రూట్లలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

రైల్వే స్టేషన్‌లోనూ అదే రద్దీ..

గుంటూరు రైల్వేస్టేషన్ రద్దీగా మారింది. ముఖ్యంగా శుక్రవారం సాయంత్రం విజయ వాడ - లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ వచ్చిన సమయంలో వేల మంది ప్రయాణీ కులు ఆ రైలులో బోర్డింగ్ అయ్యారు. అలానే నంద్యాల మార్గంలో బెంగళూరు, హుబ్లీ తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు కూడా కిక్కిరిసిపోయాయి. తిరుపతిలో 10 రోజుల పాటు వైకుంఠద్వారం తెరుచుకొని ఉంటున్నందున చాలామంది ఈ సెలవుల్లో ఆ దేవదేవుడిని దర్శించుకొనేందుకు తిరుపతికి బయలుదేరారు. అలానే ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో కుంభమేళా జరగనుండటంతో అక్కడికి వెళ్లేందుకు చాలామంది విజయవాడ నుంచి టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్టణం తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో బెర్తులు లభ్యం కాని పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లతో పాటు జనసాధారణ రైళ్లను కూడా శుక్రవారం నుంచి నడపడం ప్రారంభించింది. ఇది కొంతమేరకు ప్రయాణీకులకు ఉపశమనం కలిగించింది.



శుక్రవారం సాయంత్రం లింగంపల్లి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు గుంటూరు రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకుల రద్దీ దృశ్యం

పశ్చిమ డెల్టాకాల్వకు 1818 క్యూసెక్కులు..

దుగ్గిరాల,జనవరి9(ఆంధ్రజ్యోతి): ప్రకాశంబ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకాల్వకు 1818 క్యూసెక్కులను శుక్రవారం విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 11.6 అడుగుల నీటిమట్టంఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 80 క్యూసెక్కులు, రేపల్లెకాల్వకు 148, తూర్పుకాల్వకు 290, పశ్చిమకాల్వకు 120, నిజాంపట్నంకాల్వకు 90, కొమ్మమూరుకాల్వకు 523 క్యూసెక్కులవిడుదల చేస్తున్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

నివేశన స్థలాలివ్వాలి

మంగళగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ప్రజలతో కలిసి తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి, అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు ప్రభాకర్‌రావు, జాన్‌బాబు, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

తాడేపల్లి (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని ఇల్లు లేని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల నగదు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నేతలు తహసీల్దార్ సీతారామయ్యకు వినతిపత్రం అందించారు.

కబేళా తొలగించాలని వినతి

మంగళగిరి సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తణుకు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కబేళాను తొలగించాలని కోరుతూ ఆ ప్రాంత ప్రజలు శుక్రవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి జనవాణిలో వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందుబాటులో లేకపోవడంతో అక్కడి సిబ్బందికి తమ సమస్యను విన్నవించారు. హైకోర్టు స్టేను ధిక్కరిస్తూ లాహం ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థ జంతు వధశాలను నిర్వహిస్తుందని ఆరోపించారు. దీనివలన పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న కబేళాను పూర్తిగా తొలగించి, వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పాడి రైతులకు అండగా ..

తుళ్లూరు,జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాడి రైతులకు అండగా ఉండేందుకు మిని గోకులాలను నిర్మించటానికి సహయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పుట్టి రామచంద్రరావు ,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు పేర్కొన్నారు. శుక్రవారం తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో మిని గోకులాల షెడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుళ్లూరు మండలంలో 11 మిని గోకులాలకు మంజూరయ్యాయని తెలిపారు. పెదపరిమిలో రూ2.30 లక్షల వ్యయంతో 6 గేదలు ఆర్. కోటేశ్వర రావుకు మంజూరైనట్లు తెలిపారు. వడ్డమాను గ్రామంలో బెజ్జం శ్రీనివాసరావుకు 4 గేదెల రూ. 1.85 లక్షల వ్యయంతో, బుర్రా శంకర రెడ్డికి 6 గేదలు రూ2.30 లక్షలు వ్యయంతో, అనంతవరం గ్రామంలో మేకల ఏసు దాసు 4 గేదలు రూ. 1.85 లక్షల వ్యయంతో గోకులాలు నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పోతుగుంట్లనరసయ్య, కర్నాటి శ్రీనివాసు, ఎంపీడీవో కానూరి శిల్ప, ఏడీవో, పీఈవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

38వ రోజుకు దీక్షలు

తాడేపల్లి టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏసిసి సిమెంటు కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారంతో 38వ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలేదీక్షలను యూనియన్ నేత కూరపాటి స్టీవెన్, కె ఆది నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్ని మారినా ఏసిసి కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షల్లో రమాదేవి, శారమ్మ, ఇమాంబి, దుర్గాభవాని, శివకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి అంకయ్య, సూర్యప్రకాష్, కృష్ణ దేవరాజు, వేముల దుర్గారావు, బూరగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా నృసింహుని ఉత్తర ద్వార దర్శనం



మంగళాద్రిలో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామివారు



మంగళగిరిలో శంకుతీర్థం స్వీకరిస్తున్న భక్తులు

మంగళగిరి సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి దేవతలు ఒక్కచోట చేరిన వేళ.. బంగారు గరుడ వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేతుడైన శ్రీలక్ష్మీనృసింహుడు అభయమిస్తూ... అనుగ్రహిస్తూ శుక్రవారం వేకువజామున ఉత్తర ద్వారంలో దర్శన మిచ్చి భక్తకోటిని తరింపజేశారు. ఏడాదికి ముక్కోటి నాడు ఒక్కరోజే ఇచ్చే బంగారు దక్షిణావృత శంకు తీర్థం స్వీకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. భక్తుల తాకిడితో మంగళగిరి పురవీధుల్లో శుక్రవారమంతా నృసింహ నామస్మరణ మార్మోగింది. భక్తులకు రాత్రి పొద్దుపోయేంత వరకు దక్షిణావృత శంకుతీర్థాన్ని ప్రసాదించారు.

ఓ పక్క నృసింహుని ఉత్తర ద్వార దర్శనం నేత్రపర్వంగా సాగుతుండగానే బంగారు దక్షిణావృత శంకుచే భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఎప్పటిలాగానే భక్తుల రద్దీని నియంత్రించే లక్ష్యంతో ఆలయ అధికారులు ఆలయ ఉత్సవ గ్రౌండులో క్యూలైన్లను జిగ్‌జాగ్ రీతిన ఏర్పాటు చేసి దేవస్థానం మాడవీధుల్లో ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేశారు. ప్రధానంగా రూ.100, రూ.200ల దర్శనం టిక్కెట్ల తోపాటు ఉచిత క్యూ ఏర్పాటు చేశారు. పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. ఆలయ అధికారులు, పోలీసు అధికారులు వీఐపీల సేవలో యథారీతిన తరించారు. డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, ఏపీఎంఎస్‌ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, శైవక్షేత్రం పీఠాధిపతి శ్రీ శివస్వామి, పలువురు న్యాయాధికారులు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకుని, శంకుతీర్థం స్వీకరించారు. దేవాదాయ శాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డీసీ లీలాకుమార్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శంకుతీర్థం స్వీకరించిన అఘోరి .. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా హల్‌చల్ చేస్తున్న అఘోరి శుక్రవారం రాత్రి మంగళగిరి విచ్చేసి, లక్ష్మీ నృసింహస్వామి వారిని దర్శించుకొని బంగారు దక్షిణావృత శంకుతో తీర్థప్రసాదాలను స్వీకరించింది.

తాడికొండ,(ఆంధ్రజ్యోతి): తాడికొండలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామునుంచి స్వామిని భక్తులు దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జనార్థనాచార్యులు భక్తులకు శంకుతీర్థం అందజేశారు. రుక్మిణీసత్యభామ సమేత వేణుగోపాలస్వామిని గరుడ వాహనంపై అలంకరించి, గ్రామంలో ఊరేగించారు. అలాగే నిడుముక్కల, ముక్కామల, రావెల, కంతేరు గ్రామాల్లో వేణుగోపాలస్వామి వార్లను భక్తులు దర్శించి, పూజలు జరిపి గ్రామోత్సవాలు నిర్వహించారు.

వట్టిచెరుకూరు, (ఆంధ్రజ్యోతి) : వట్టిచెరుకూరు గ్రామంలోని వివిధ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం దేవతామూర్తులను పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. శుక్రవారం తెల్లవారు జామున 4 గంటలకే భక్తులు ఆయా ఆలయాలకు చేరుకొని ఆరాధ్యులు ముక్కంటిని దర్శించుకున్నారు.



తాడికొండలో వేణుగోపాలస్వామి ఊరేగింపు

దుగ్గిరాల, (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని భూనీలా సమేత చెన్నకేశవస్వామి వారి ఆలయం, కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలోనూ స్వామివారి ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు.

కాకుమాను, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కాకుమానులో వేంచేసియున్న భూదేవి, శ్రీదేవి సమతే చెన్నకేశవ స్వామి ఆలయం, అప్పాపురంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, రేటూరులో లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం, కొల్లిమర్లలో రామ మందిరం, బోడిపాలెంలో వేణుగోపాల స్వామి ఆలయం, కొండపాటూరులో కృష్ణ మందిరం తదితర ఆలయాలలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

తాడేపల్లి/తాడేపల్లి టౌన్, (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం కొలనుకొండలోని హరేకృష్ణగోకుల క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్వామివారి ఉత్తరద్వార దర్శనం, లక్ష్యార్చన, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. గోకుల క్షేత్రంలోని బృందావనంలో శ్రీరాధా కృష్ణుని, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి, శ్రీరంగనాథుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సుమారు 30 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పట్టణంలోని సీతానగరంలోని మద్విరాంజనేయ కోదండరామస్వామి ఆలయంలో సీతారాముల స్వామి వారు గరుత్మంతుని వాహనంపై ఉత్తర ద్వారం లో భక్తులకు దర్శనమిచ్చారు.



ఉత్తరద్వారంలో దర్శనమిచ్చిన సీతారామస్వామి వారు



ఫిరంగిపురంలో మహిళా మార్టును ప్రారంభిస్తున్న డీఆర్‌డీఏ పీడీ పీవీ విజయ లక్ష్మి

మహిళల ఆర్థికాభివృద్ధితో సమాజాభివృద్ధి

● డీఆర్‌డీఏ పీడీ పీవీ విజయలక్ష్మి

● ఫిరంగిపురంలో మహిళామార్టు ప్రారంభం

ఫిరంగిపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణ, గ్రామీణ పేద మహిళల అభ్యున్నతే సమాజాభివృద్ధి అని భావించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు తన మానసిక పుత్రికగా డ్వాక్రా గ్రూపులను స్థాపించి అభివృద్ధి చేశారని డీఆర్‌డీఏ పీడీ పీవీ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఫిరంగిపురంలోని గాంధీ బొమ్మ బజారులో ఏర్పాటుచేసిన మహిళా మార్టును ఆమె ప్రారంభించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ అందరి కోసం ఒకరు, ఒకరి కోసం అందరూ అనే నినాదంతో మహిళాగ్రూపులు ముందుకు వెళ్ళాలన్నారు. రాష్ట్రంలో 60 మార్టులు ఉన్నాయని, ఫిరంగిపురం మార్టు జీరో కొనుగోలులో ఉండటంతో మార్టును ఫిరంగిపురం సెంటరులో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వర రావు, పసల థామస్, నరసింహారావు, చంద్రం, ఏపీఎం నాగేశ్వరరావు, జెడ్పీటీసీ దాసరి కత్తిరేణమ్మ, వీవోఏలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

తాడేపల్లి టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం టీడీపీ నేతలు ఆయా లబ్ధిదారులకు అందజేశారు. తాడేపల్లి పట్టణం 20వ వార్డుకు చెందిన అద్దంకి మురళికి రూ.1,80,634లు, 15 వార్డుకు చెందిన తమ్మా రేవంత్‌రెడ్డికి రూ.32600లు, 13వ వార్డుకు చెందిన గోలి కుసుమకు రూ.35000లు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు తాడిబోయిన గోపి, ఎస్‌కె బాజి, కాకుమాన్ కుమార్, బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, కాటాబత్తుని నిర్మల, బాషా, ఎస్‌కె శ్రీనివాస్, షేక్ సైదా, మాదనీ జోజమ్మ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి, (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు టీడీపీ గ్రామ అధ్యక్షుడు పాలెపు వీరేంద్రనాథ్ శుక్రవారం సీఎం సహాయనిధి లబ్ధిదారులకు రూ.850219 విలువైన చెక్కులను అందజేశారు. చావలి చోళ ప్రభాస్‌కు రూ.626573, ముప్పెర వెంకట శివలక్ష్మికి రూ.154601, నీలిశెట్టి లక్ష్మీసత్యనారాయణకు రూ.69045 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పఠాన్ జానీఖాన్, కోటా స్వర్ణలత, తెనాలి మాణిక్యం, ఉయ్యూరు శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రైతులకు రాయితీపై డ్రోన్‌లు

మంగళగిరి సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): డ్రోన్ శిక్షణ పొందిన రైతులకు త్వరలో రాయితీపై డ్రోన్ పరికరాలను అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో అభ్యుదయ రైతు బాపిరెడ్డికి చెందిన మల్లె తోటలో డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగు మందు పిచికారీ చేసే విధానాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. డ్రోన్ పనితీరు, సామర్థ్యం గురించి స్వయంగా తెలుసుకున్నారు. రైతు బాపిరెడ్డి మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలకు పైబడి డ్రోన్‌ను వినియోగిస్తున్నానని, తాను సొంతగా డ్రోన్ సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారీ చేసుకుంటూ ఇతర రైతులకు అద్దె ప్రాతిపదికన సహకారం అందిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్‌వీవీ స్వర్ణ విజయ, సహాయ సంచాలకులు గాయం శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి జెడ్.శైలజారాణి, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు

ఉపాధిహామీ పథకం పనుల్లో అవినీతి

● సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తిన తిమ్మాపురం సర్పంచ్

ప్రత్తిపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధిహామీ పథకం పనుల్లో అవినీతి జరిగిందని తిమ్మాపురం సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ప్రత్తిపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దాసరి అన్నమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత ఏడాది ఉపాధిహామీ పథకంలో జరిగిన అవినీతిలో ఆడిట్ బృందం సభ్యులు మూటలు ఎత్తుకుని మౌనంగా ఉందని ఆరోపించారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గృహాలు ప్రారంభించుకుని ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు రాని వారు మండలంలో చాలా మంది ఉన్నారని, వారిని న్యాయంచేయాల్సిన అవసరం ఉందని కల్లూరి స్పష్టంచేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా ఎంపీడీవో శివపార్వతి రివ్యూ నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు విప్పాళ్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అసైన్డ్ రైతులకు కౌలు వెంటనే చెల్లించాలి

తుళ్లూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలోని అసైన్డ్ రైతులకు కౌలు వెంటనే చెల్లించాలని దళిత బహుజన జేఏసీ కన్వీనర్ చిలకా బసవయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాయపూడిలోని కార్యాలయంలో అసైన్డ్ రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కొంత మంది అసైన్డ్ రైతులకు మాత్రమే కౌలు చెల్లించారని, మిగిలినవారికి చెల్లించాలన్నారు.

గ్రీవెన్స్ సమస్యలకు వేగంగా పరిష్కారం

● సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ చంద్



రైతుల సమస్యలు వింటున్న ఏపీ సాయి సూర్యప్రవీణ్

తుళ్లూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఏపీ సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జీ. సాయి సూర్య ప్రవీణ్‌చంద్ అన్నారు. శుక్రవారం తుళ్లూరులోని సీఆర్‌డీఏ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో రాజధాని రైతులు, కూలీలు వారి సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సాయి సూర్య ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో 53 ఫిర్యాదులు వచ్చాయన్నారు.అమరావతి భూములు వ్యవహారంలో 45, ప్రణాళిక విభాగంలో 3, సామాజిక అభివృద్ధిలో 2, డెవలప్‌మెంట్ ప్రమోషన్స్‌లో 2, ల్యాండ్‌స్కేప్ పర్యావరణంకు సబంధించిన 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రీవెన్స్ జరుగుతుందని తెలిపారు. సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధిక శాతం అక్కడిక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వివిధ విభాగాల అధికారులుతో చర్చించి సమస్యలు వెంటనే పరిష్కస్తున్నట్లు తెలియజేశారు. గ్రీవెన్‌లో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు కే. ఎస్. భాగ్యరేఖ, కే.స్వర్ణమేరి, పి.పద్మావతి, జీ.రవీందర్, ఏ.జీ.చిన్నికృష్ణ, బీ.సాయి శ్రీనివాస్‌నాయక్, పాల్గొన్నారు.

పశుపోషకులకు ప్రోత్సాహం

దుగ్గిరాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకులకు తగిన ప్రోత్సాహాన్నిస్తోందని ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మండలంలోని పెనుమూలి, చిలువూరు గ్రామాల్లోస్థానిక రైతులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ అందించిన ఆర్థిక సహకారంతో నిర్మించిన పశువుల షెడ్డును శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో ఎంపీడీఓ ఏ. శ్రీనివాస రావు మాట్లాడుతూ, 16 గ్రామాల్లో, 35 పశువుల షెడ్స్ మంజూరయ్యాయి. 2 గేదెలకు రూ.1.15 లక్షలు, 4 గేదెలకు రూ.1.85, 6 గేదెలకు రూ.2.30లక్షలు చొప్పున మంజూరయ్యాయి. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధానకార్యదర్శి తాళ్ల అశోక్, జనసేనపార్టీ మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, కూటమి నేతలు, సర్పంచ్ మాణిక్యం, అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

మంగళగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్య, ఐటీశాఖలమంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో ఈ నెల 12 నుంచి 23వ తేదీ వరకు మంగళగిరిలో సీజన్-3 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో టోర్నీ జరుగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల నుంచి 13 జట్లు, మంగళగిరి నియోజకవర్గం నుంచి ఒక జట్టు సీజన్-3 పోటీల్లో పాల్గొంటున్నాయి.

'చలపతి' సంక్రాంతి వేడుకలు

తాడికొండ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మోతడక చలపతి ఇంజనీరింగ్‌కళాశాలలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, మెహందీ, గాలిపటాలు ఎగురవేయటం, తాడులాగుడు పోటీలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రదారణతో వాక్ చేయటం వంటి కార్యక్రమాలను చేపట్టారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ కోశాధికారి వై.ఆనంతకుమారి పాల్గొని పోటీలను తిలకించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. నాగ శ్రీనివాసరావు, డీన్స్ పాల్గొన్నారు.

పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి

గోకులం షెడ్లు దోహదం

పెదనందిపాడు, జనవరి, 10 (ఆంధ్రజ్యోతి) : పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి గోకులం షెడ్లు దోహదపడతానికి ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. మండల పరిధిలోని రావిపాడులో రు.2.30లక్షలతో నిర్మించి గోకులం షెడ్డు శిలాఫలకాన్ని శుక్రవారం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు 90శాతం సబ్సిడీతో పశుపోషకులకు షెడ్డులను నిర్మించి అందజేయనుందని తెలిపారు. ఇందుకోసం 30 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, ఇప్పటికే 18 షెడ్డుల నిర్మాణం పూర్తయిందని ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

కేఎస్‌ని గెలిపించాలి

పెదనందిపాడు, జనవరి, 10 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు విశేష కృషి చేస్తున్నారని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు అన్నారు. స్థానిక తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత, ప్రజాసమస్యలపై శాసనమండలిలో గళమెత్తారన్నారు. గుంటూరు ఛానెల్ పొడిగింపు, నల్లమడ ఆధునీకరణ కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా కేఎస్ లక్ష్మణరావును బలపరచడం జరిగిందని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘ నాయకులు డొప్పలపూడి రమేష్‌బాబు, జంపని రామారావు, గారపాటి రమేష్‌బాబు, నల్లపునేని శివప్రసాద్, కాపు వెంకటసుబ్బారావు, సాయిబాబు, సాంబశివరావు, నరిశెట్టి ఆచారి, షేక్ సుభానీసాహెబ్, సుబ్బారావు, మర్రి లక్ష్మీ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

మంగళగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణం, మండలంలోని పలు విద్యా సంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎర్రబాలెం డాన్‌బోస్కో ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఆటపాటలతో అలరించారు. బొమ్మల కొలువు ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శవ రాజకీయాలు సిగ్గుచేటు

కాకుమాను, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల జారీ సదర్భంగా జరిగిన ప్రమాదంలో కొంత మంది భక్తులు మృతిచెందటం బాధాకరమని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి శుక్రవారం ఒక ప్రకటనలో విచారాన్ని వ్యక్తం చేశారు. తిరుపతిలో భక్తులు తొక్కిసలాట బాధితులను పరామర్శించేందుకు మాజీ సీఎం జగన్ వైసీపీ శ్రేణులతో కలసి సిమ్స్ ఆసుపత్రి లో ఐసీయు వార్డులోకి వెళ్లారు. అక్కడ సీఎం సీఎం నినాదాలు చేయడం, సెల్ఫీలు దిగడం వైసీపీ నీచరాజకీయాలేనన్నారు.

అనధికారికంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని తొలగించాలి

● మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ● నోటీసులు జారీ

తెనాలి, మారీసుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రజక చెరువు రోడ్డులో పురపాలక సంఘం అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన ఓ విగ్రహాన్ని తొలగించాలని నోటీసులు జారీ చేశామని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ విగ్రహాన్ని మూడు రోజుల లోపు తొలగించాలని లేకుంటే పురపాలక సంఘం చట్టం ప్రకారం తామే తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

తెనాలి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో ఖరీదైన వైద్యసేవలు పొందేందుకు స్తోమతలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని మంత్రి మనోహర్ చెప్పారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించాలని మంత్రి మనోహర్‌ను కలిసి బాధితుడు కుడితిపూడి రాఘవేంద్రరావు అర్జీ పెట్టుకున్నారు. మంత్రి మనోహర్ స్పందించి అతడికి సర్జరీ నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.1,53,930 చెక్కును వారి కుటుంబసభ్యులకు శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు.

వైద్య ఖర్చులకు సాయం అందించండి

వైద్య ఖర్చులకు సాయం అందించాలని కొలకలూరుకు చెందిన పోలిశెట్టి వెంకటసుబ్బులు మంత్రి మనోహర్‌కు వినతిపత్రం అందించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మంత్రి మనోహర్‌ను కలిసిన వెంకట సుబ్బులు తనకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం చేయూతనందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేయగా, సాయం అందేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

సైనేడ్‌తో హత్యలు చేసిన నిందితులకు రిమాండ్

తెనాలి, మారీసుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వారికి తిరిగి చెల్లించకుండా వారిని సైనేడ్‌తో హత్యలు చేసిన నిందుతులకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక యడ్ల లింగయ్య కాలనీకి చెందిన బొంతు రమణమ్మ, కుమార్తె వెంకటేశ్వరితో కలసి నివసిస్తోంది. వీరు చిల్లర కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రమణమ్మ అదే ప్రాంతానికి చెందిన ఏసు అలియాస్ పీసు, నాగమణిల దగ్గర అప్పులు చేసింది. వారు తిరిగి అప్పు చెల్లించాలని వత్తిడి చేయగా వారికి సైనేడ్ కలిపిన కూల్‌డ్రింక్స్‌ను ఇచ్చి తల్లి కూతురును హత్యలు చేశారు. గత సంవత్సరం బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టిన పోలీసులు వారిని గాలిస్తుండగా శుక్రవారం యడ్ల లింగయ్య కాలనీలో రమణమ్మ, వెంకటేశ్వరి ఉండటాన్ని గుర్తించి అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ఎదుట హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.


అన్నక్యాంటీన్‌లో అల్పాహారాన్ని రుచి చూస్తున్న కమిషనర్ శేషన్న

అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్

తెనాలి, మారీసుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అన్నక్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న అల్పాహారాన్ని స్వీకరించి రుచి, నాణ్యతపై సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యాంటీన్ నిర్వాహకులకు క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల్లో పారిశుధ్య పనుల పరిశీలన

తెనాలి, మారీసుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు వార్డులలో జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలు చెత్తను డ్రైయిన్లలో వేయరాదని పారిశుధ్య కార్మికులకు ఇంటి వద్దనే అందించాలన్నారు. మూడు బుట్టల విధానాన్ని పాటించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'న్యాయవాదిపై దాడిచేసిన పోలీసులను శిక్షించాలి'

పొన్నూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో న్యాయవాది బేతాళ ప్రకాష్‌పై దాడిచేసిన పోలీసులను కఠినంగా శిక్షించాలని పొన్నూరు బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శుక్రవారం పొన్నూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు స్థానిక ఐలాండ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ర్యాలీగా ఐలాండ్ సెంటర్ చేరుకొని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. న్యాయవాది ప్రకాష్‌పై దాడిచేసిన పోలీసులపై, అసత్య పిర్యాదుచేసిన డాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి

తెనాలి అర్బన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తి ప్రపత్తులతో వైభవంగా జరుపుకున్నారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాలలో శుక్రవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఉత్తర ద్వారంలో స్వామి, అమ్మవార్లను అలంకరించి వేకువ జాము 4.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటుచేశారు. ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. మారీసుపేట అప్పలస్వామి ఆలయం, వీఎస్‌ఆర్ కళాశాల రోడ్డులో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో మంత్రి పాల్గొన్నారు. తిరుపతి ఘటన నేపథ్యంలో డీఎస్పీ జనార్ధనరావు ఆలయ ప్రాంగణంలో మకాంవేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ఈ ఆలయానికి పోటెత్తారు. ఆలయ ప్రధాన గేటు వరకే కాకుండా రైల్వే ట్రాక్ దాటి క్యూ లైన్లలో భక్తులు వేచి ఉన్నారు. మధ్యాహ్నం 1 గంట వరకు భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గలేదు. గతంలో రూ.300 దర్శన క్యూలైను చాలా తక్కువగా వినియోగించుకునేవారు ఈ పర్యాయం ఈ క్యూలైన్లు కూడా భక్తులతో నిండిపోయింది. భక్తులకు అన్నదానంతో పాటు దక్షిణావృత శంఖు తీర్థం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఉత్తరద్వార దర్శనంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈవో అనుపమ, దేవాలయ సిబ్బంది, అర్చకులు పర్యవేక్షించారు.


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి మనోహర్


వైకుంఠపురంలో ఉత్తర ద్వార దర్శనంలో స్వామి అమ్మవార్లు


వైకుంఠపురం రైల్వే ట్రాక్ దాటి బారులు తీరిన భక్తులు

● కొల్లిపర: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారుజామున వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. మండలంలో వల్లభాపురం, మున్నంగి, చివలూరు, అత్తోట, తూములూరు, తదితర గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో తెల్లవారు జామున 3.30 గంటల నుంచే దైవదర్శనం కోసం భక్తులు బారీగా తరలివచ్చారు. ముందస్తుగా భావించిన ఆలయ ఈవో ఆలయం వద్ద తగిన ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వార దర్శనాన్ని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని భజన సంఘాల వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు భజనలు చేశారు.


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

● తెనాలి అర్బన్: వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాలకు వచ్చి వెళ్లే వారితో రహదారులు రద్దీగా మారాయి. వైకుంఠపురం ఆలయానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చారు. వైకుంఠపురం, మారీసుపేట ఆలయాలతో పాటు వీఎస్‌ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల రోడ్డులో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో మంత్రి మనోహర్ పాల్గొన్నారు. నరేంద్ర రామానుజ దాసస్వామి ఆయనకు స్వాగతం పలికారు. అమరావతి ప్లాట్స్‌లో శ్రీపద్మావతీ గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. మహిళా భక్తులు కోలాటంతో సందడి చేశారు. శివాజీ చౌక్‌లో భక్తులకు అన్నదానం చేశారు. నాజరుపేట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠపురం వద్ద పోలేరమ్మ ఆలయంలో గుంటి వెంకట్ కుటుంబ సభ్యులు భక్తులకు పులిహోర, పెరుగు అన్నం పంపిణీ చేశారు. బోసురోడ్డులోని మారీసుపేట కోదండ రామస్వామి ఆలయంలో నరసింహస్వామి అవతారంలో స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. నెహ్రూరోడ్డులోని గోవర్ధన స్వామి ఆలయంలో శ్రీహరినామ సంకీర్తన బృందం సంకీర్తనాగానం చేశారు.


చెంచుపేటలో మహిళల కోలాటం

● పొన్నూరు టౌన్: పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో శుక్రవారం వైష్ణవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదిన పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. పొన్నూరు పట్టణంలోని సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత సాక్షి భావ నారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. సాయంత్ర గరుడు వాహనంపై స్వామి వారి నగరోత్సవం జరిగింది. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వేంచేసి ఉన్న సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేబ్రోలు రంగనాయక స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి.

● తెనాలి, మారీసుపేట: పట్టణంలోని గంగానమ్మపేట సాలిగ్రామ మఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) ప్రత్యక్ష పర్యవేక్షణలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీ పద్మావతి సమేతా శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు ప్రత్యేకంగా వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకాలను నిర్వహించి, పుష్పాలతో అలకరించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు.

● తెనాలి రూరల్: మండల గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంగం జాగర్లమూడిలో స్వామి వారి గ్రామోత్సవం కనులపండుగగా నిర్వహించారు.


కొల్లిపరలో తెల్లవారు ఝామున బారులు తీరిన భక్తులు, కొల్లిపరలో శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

రైల్వేలైన్‌తో రాకపోకలకు ఇబ్బందులు

మంత్రి మనోహర్‌కు రైతుల వినతి


మంత్రి మనోహర్‌కు విన్నవించేందుకు వచ్చిన కొలకలూరు రైతులు

తెనాలి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలకలూరులో ఉన్న రెండు రైల్వేలైన్లకు తోడు నూతనంగా మరొకటి వేస్తుండటంతో ఆ మార్గంలో వెళ్లే రైతులకు రాకపోకలకు వీలులేకుండా పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ రైతులు మంత్రి మనోహర్‌కు విన్నవించారు. శుక్రవారం గ్రామంలోని తూర్పుబజారుకు చెందిన పలువురు రైతులు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి మంత్రి మనోహర్‌ను కలిసి రైల్వేట్రాక్ ఏర్పాటుతో పంట పొలాలకు వెళ్లి వచ్చేందుకు పడుతున్న ఇబ్బందులను వివరించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలసాగుకు ప్రతిరోజు రైల్వే ట్రాక్‌కు ఆనుకుని ఉన్న డొంకమార్గంగా రాకపోకలు సాగించి పంట పొలాలకు వెళ్లి వచ్చేవారమని నూతనంగా మూడో లైన్ వేయడంతో డొంకమార్గం మూసుకుపోయిందన్నారు. దీంతో పంట పొలాలకు వెళ్లేందుకు మార్గం లేకుండా పోయిందని సాగుకు అవసరమైన యూరియా, డీఏపీ వంటి బస్తాలు నేరుగా పొలాల్లోకి వెళ్లే పరిస్థితి కూడా లేదన్నారు. అంతేకాకుండా చేతికి వచ్చిన పంట ఉత్పత్తులను తరలించేందుకు కూడా సమస్యగా ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రత్యేక దృష్టితో ఆలోచించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటే తమకు మేలు జరుగుతుందని మంత్రి మనోహర్‌కు విజ్ఞప్తి చేశారు. మంత్రి మనోహర్ స్పందిస్తూ తన వంతు సహాయ సహకరాలు అందించి రైతులకు మంచి జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. పలువురు రైతులు పాల్గొన్నారు.

అందరినీ అలరించేలా పార్కును తీర్చిదిద్దాం

తెనాలి మారీసుపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పిల్లల నుంచి పెద్దల వరకూ అందరిని అలరించేలా సత్యనారాయణ లేక్ పార్కును ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. పట్టణంలోని చినరావూరు రోడ్డులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉన్న ఆధునికీకరణ పనులను పూర్తి చేసుకున్న శ్రీసత్యనారాయణ లేక్ పార్క్‌ను శుక్రవారం మంత్రి మనోహర్ ప్రారంభించారు. పార్కులో ఉన్న సౌకర్యాలను అధికారులతో కలసి పరిశీలించారు. చిల్డ్రన్స్ జోన్‌ను మునిసిపల్ కమిషనర్ బండిశేషన్నతో, కొలనులో హంసవాహనాలను మంత్రి మనోహర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ పార్కు సందర్శకుల కోసం రెండు నెలల పాటు పూర్తి ఉచితంగా ప్రవేశం కల్పించేలా అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. పార్కు ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి మనోహర్‌ను వైసీపీ కౌన్సిలర్లు గుంటూరు కోటేవ్వరరావు, పేరం సంజీవరెడ్డిలు గజమాలలతో సత్కరించి ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కౌన్సిలర్ మానసారెడ్డి, పలువురు మునిసిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పార్కులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్, చైర్‌పర్సన్ తదితరులు

అభివృద్ధి పేరుతో వైసీపీ పాలకుల విధ్వంసం

● ఎమ్మెల్యే నరేంద్ర కుమార్
● 31 మంది భవన యజమానులకు టీడీఆర్ బాండ్లు పంపిణీ


రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి బాండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

పొన్నూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల పేరుతో వైసీపీ పాలకులు పొన్నూరు పట్టణంలో విధ్వంసం సృష్టించారని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జీబీసీ రోడ్డు విస్తరణ బాధితులకు టీడీఆర్ బాండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పొన్నూరు పట్టణంలో 168 భవనాలను అర్ధరాత్రి ప్రకటించి తెల్లవారుజామున కూల్చివేశారని దుయ్యబట్టారు. బాధితులకు సరైన పరిహారం అందించకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. చివరికి కూల్చివేసిన భవన శిథిలాలను కూడా వైసీపీ నాయకులు అమ్ముకొని జేబులు నింపుకున్నారని ధ్వజమెత్తారు. భవనాల కూల్చివేత సమయంలో బాధితులను పరామర్శించిన సమయంలో బాధితుల కళ్లలో ఆవేదన కంటనీరు తమను కలచివేసిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇందుకు బాధితులతో మాట్లాడి పరిహారం బాండ్ల రూపంలో కాకుండా నగదు రూపంలో ఇస్తే ఉపయోగపడుతుందని విజ్ఞప్తి చేశారన్నారు. ఇందుకోసం 22కోట్ల రూపాయలను వివిధ మార్గాలలో సమీకరించామని మరో 12కోట్లు సేకరిస్తే బాధితులకు పరిహారం రూపంలో నగదు ఇచ్చే వెసులుబాటు ఉండేదన్నారు. ఆ సమయంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు దౌర్జన్యకాండతో బాధితులను బెదిరించి విధ్వంసరచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలులలో భాగంగా బాధితులకు ఇప్పటికే 8మందికి టీడీఆర్ బాండ్లు అందించామన్నారు. మరో 49 బాండ్లు సిద్ధం చేయగా 31 మందికి బాండ్లు అందించినట్లు చెప్పారు. మార్చి నెలలో నిర్వాసితులందరూ తమ ఆస్తులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తే పరిహారం టీడీఆర్ బాండ్ల రూపంలో అందిస్తామని నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. అలాగే వైసీపీ హయాంలలో జరిగిన మెప్మా రుణాల కుంభకోణం, భవన నిర్వాసితుల శిథిలాల విక్రయం వంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు. సమావేశంలో జనసేన సమన్వయకర్త వి. మార్కండేయ బాబు బీజేపీ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు మాజీ కౌన్సిలర్లు, అధికారులు, భవన యజమానులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు

● డీఎస్పీ జనార్ధనరావు



తెనాలి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జనార్ధనరావు అన్నారు. శుక్రవారం రూరల్ సీఐ బెల్లం శ్రీనివాసరావుతో కలిసి ఆయన సంక్రాంతి పండుగపై మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలన్నారు. పండుగ ముసుగులో కోడిపందేలు, జూదం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. తెనాలి సబ్‌డివిజన్ వ్యాప్తంగా కోడిపందాలు, జూదం వంటి వాటికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. వ్యసనాలకు బానిసలై పండుగ పూట కూడా వినోదం పేరుతో కోడిపందాలు, జూదం వంటివి ఆడి నష్టపోయి కుటుంబాలలో శోకాన్ని నింపవద్దన్నారు. సబ్‌డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో అనుమానిత ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తామని ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో నిఘా ఉంచామన్నారు. పాత కేసుల్లోని నిందితులు పందేలకు వెళుతున్నట్లు తెలిస్తే బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు.

మానవతా సంస్థ సేవలు అభినందనీయం: ధూళిపాళ్ళ



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో మానవతా స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఇండోర్ స్టేడియం ఆవరణలో 85మంది పారిశుధ్య మహిళా కార్మికులకు రూ.30 వేల విలువ కలిగిన చీరలను మనవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మనవతా సంస్థ అధ్యక్షుడు బోడపాటి రామారావు, కార్యదర్శి నన్నపనేని బాలకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

పశు పోషకులకు వరంలా మినీ గోకులాలు

● రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు

పొన్నూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పశుపోషకుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మినీ గోకులాలు నిర్మించడం హర్షణీయమని టీడీపీ గుంటూరు పార్లమెంటు రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన మినీ గోకులం షెడ్లను కూటమి నాయకులు ప్రారంభించారు. కేవలం 10శాతం లబ్ధిదారుల వాటాతో పశువుల చావిడిని ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సహకారంతో పొన్నూరు మండలంలో 27మంది లబ్ధిదారులు మినీ గోకులాలు నిర్మించుకుంటున్నట్లు చెప్పారు. పశుపోషకులను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, సౌపాటి వెంకట్రావు, బండ్లముడి చింపిరయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో గణపతి తదితరులు పాల్గొన్నారు.

దశావతారునికి ఎమ్మెల్యే నరేంద్ర పూజలు


దశావతార వెంకన్న ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పెదకాకాని, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న దశావతార వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రాన్ని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దర్శించుకున్నారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆయన ఆలయాన్ని దర్శించుకుని వెంకన్న స్వామికి, మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణభాస్కరరావు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు


సంక్రాతి ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

తెనాలి అర్బన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు చేశారు. బోసు రోడ్డులోని నెహ్రూనికేతన్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను ఎండీ మురళీకాంత్, ఈడీ గీతాకాంత్ ప్రారంభించారు. ఇస్కాన్ ఆలయ నిర్వాహకులు సింహగౌరదాస్ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. సంక్రాంతి విశిష్టతను వివరించారు. సంస్కృతి సంప్రదాయాలను భావితరాలు కానున్న బాల బాలికలు అవగాహన చేసుకోవాలన్నారు. బాల బాలికలు సంప్రదాయ దుస్తులతో అలరించారు. రకరకాల ముగ్గులువేసి ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. సంక్రాంతి ప్రతిబింబించే గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, యడ్ల బండి, పూజారి, హరిదాసులు వేషధారణలో విద్యార్థులు అలరించారు. స్కూల్ వ్యవస్థాపకులు ప్రకాశరావు, రంగలక్ష్మి పాల్గొన్నారు.

పేదల ఇంటి సమస్య పరిష్కరించాలి

● సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుష్పాల సత్యనారాయణ

పొన్నూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పేదల ఇంటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుష్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పట్టణాల్లో పేదలకు రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు నివేశన స్థలాలు ఇస్తామని ఇంటి నిర్మాణానికి రూ.నాలుగు లక్షల అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి ఇంటి నిర్మాణం పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ధర్నాలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ గౌస్ దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాట్కో స్కూల్ వార్షికోత్సవం

పొన్నూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గొళ్లమూడిపాడులోని హిప్పో క్యాంపస్ ఆధ్వర్యంలో నడుపుతున్న నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ 14వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన నాట్కో ఫార్మ డిప్యూటీ జనరల్ మేనేజర్ పల్నాటి నర్మద మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యను మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో హిప్పో క్యాంపస్ వైస్ ప్రెసిడెంట్ లలితారెడ్డి, నాట్కో ట్రస్ట్ మేనేజర్ తుమ్మల ఆనంద్‌బాబు, వంశీ, ఇన్చార్జి రమణారెడ్డి, పాఠశాల డైరెక్టర్ కుమ్మరి ప్రిన్సిపాల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.